ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 11 | గురువారం 9 అక్టోబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Nellore, chittoor, Tirupati




## పెట్టుబడులకు ఆమోదం



- రూ .4లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం..
- వివిధ రంగాల్లో 30కి పైగా ప్రాజెక్టులకు ఆమోదం
- రూ 87,520కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫోటెక్
- 67వేలమందికి ఉద్యోగ అవకాశాలుంటాయని అంచనా..
- ఇది అతిపెద్ద ఫారెన్ ఇన్‌వెస్ట్‌మెంట్..... మంత్రి లోకేష్‌కు ముఖ్యమంత్రి, మంత్రుల అభినందనలు

**అమరావతి, అక్టోబర్ 8:** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన 11వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఐటీ, ఇంధనం, టూరిజం, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. ఎప్పుడూ లేని విధంగా అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్‌కు ఆమోదించింది. రైడెన్ ఇన్‌ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటును అతి పెద్ద ఘనతగా ఎస్ఐపీబీ భావిస్తోంది. మూడు 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్ఐపీబీ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది. భారీ ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారుల నియామకానికి ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కంపెనీలు త్వరగా గ్రౌండ్ అయ్యేలా ప్రత్యేక అధికారులు బాధ్యత తీసుకోనున్నారు.

మిగతా 2లో

### నిబంధనలను ఉల్లంఘిస్తే
## మక్కెలు విరగ్గొడతాం
**మాకవరపాలెం పర్యటనపై గంటా హెచ్చరిక**



**విశాఖపట్నం,అక్టోబర్ 8 :** వైకాపా అధ్యక్షుడు జగన్ వారాంతపు రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. పర్యటనల పేరుతో హడావుడి చేయాలనుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా పాలనలో తమ ఇళ్లకు తాళాలు వేసి అడ్డుకున్నారన్నారు. జగన్ పరామర్శలకు మా ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సత్తెనపల్లి, గుంటూరు మిర్చియార్డు, రాప్తాడు, నెల్లూరు పర్యటనకు పోలీసులు అనుమతి ఇచ్చారు. విశాఖలో పరిశ్రమల అభివృద్ధిని అడ్డుకునేందుకే వైకాపా కుట్ర రాజకీయాలు చేస్తోంది. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో జగన్ పర్యటనకు భారీగా జన సమీకరణ చేయాలని ఆ పార్టీ నేతలు కుట్ర చేశారు. విశాఖలో గురువారం మహిళల ప్రపంచకప్ మ్యాచ్ జరుగుతోంది. వైకాపా నాయకులు ఇష్టానుసారం చేస్తామంటే చూస్తూ ఊరుకోం అని గంటా శ్రీనివాసరావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖ పర్యటనపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు స్పందించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గురువారం జగన్ విశాఖకు వచ్చి నర్సీపట్నం మెడికల్ కాలేజ్‌కు వెళ్తామని అంటున్నారని.. ఎయిర్ పోర్ట్ నుంచి నర్సీపట్నం వరకు 63 కిలో మీటర్లు రోడ్ షో వేయాలని వైసీపీ ప్లాన్ చేసిందన్నారు. చాలా దూరం కాబట్టి హెలికాప్టర్‌లో

మిగతా 2లో

## జగన్ పర్యటనకు ఆంక్షలు

- జగన్ పర్యటన అనుమతితో 18 నిబంధనలు
- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వైసీపీ వ్యతిరేకమే
- స్టీల్ ప్లాంట్ కార్మికులతో మధ్యలో కలుస్తాం
- ప్రజా ఉద్యమంలో భాగంగానే నర్సీపట్నం మెడికల్ కాలేజీకి వైయస్. జగన్...



**విశాఖపట్నం,అక్టోబర్8 :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు సంబంధించిన పోలీసులు ఇచ్చిన కొత్త రూట్‌ను తాము అంగీకరిస్తున్నామని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పర్యటనకు అనుమతి ఇస్తూనే 18 కండిషన్లు పెట్టారన్నారు. పోలీసులు ఇన్ని నిబంధనలు పెట్టడం సమంజసం కాదని... పునఃసమీక్షించుకోవాలని కోరుతున్నామని మాజీ మంత్రి తెలిపారు. గురువారం జగన్ పర్యటన ఎయిర్ పోర్టు నుంచి ఎన్ఏడి కొత్త రోడ్డు, గోపాల పట్నం, వేపగుంట, అనకాపల్లి మీదగా ప్రయాణిస్తారని... నర్సీపట్నం మెడికల్ కళాశాలకు వెళ్తారని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ కార్మికులు తమ బాధను చెప్పుకోవడానికి ఎయిర్ పోర్టుకు కానీ మార్గం మధ్యలో ఎక్కడికైనా రావాల్సిందిగా కోరుతున్నామన్నారు. పోలీసుల రూట్ మార్చినంత మాత్రాన వైసీపీ తన మాటను మార్చదని స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వైసీపీ ఎప్పుడూ

మిగతా 2లో

## పేలుడు ఘటనపై నారాలోకేష్ దిగ్భ్రాంతి



పేలుళ్లపై లోకేష్ ఆరా.
బాధితులకు అండగా నిలుస్తామని హామీ..

2 లో

## గ్రూప్ ఒన్ విద్యార్థులకు అండగా వుంటా ..కవిత..

2 లో



రెండు లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చాలి

## ప్రధాని మోడీ శ్రీశైలం పర్యటనపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం



2లో

ప్రధాని పర్యటన విజయవంతం చేయాలని ఆదేశాలు

## పసిడి ధరలు మరింత పైపైకి



2లో

తాజాగా రూ 1.25లక్షకు చేరిన ధర

### జాతీయ భద్రతలో
## రాజీపడ్డ కాంగ్రెస్

- ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు
- ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు
- తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ



**ముంబై,అక్టోబర్ 8 :** 2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు

మిగతా 2లో

# నిబంధనలు ఉల్లంఘిస్తే మక్కెలు విరగ్గొడతాం

(మొదటి పేజి (తరువాయి)

వెళ్ళమని పోలీసులు చెప్పారని తెలిపారు. వైసీపీ హయాంలో పాలన ఎలా జరిగిందో అందరికీ తెలిసిందే అని చెప్పుకొచ్చారు. ఎయిర్ పోర్ట్‌లో ఆనాడు చంద్రబాబును అడ్డుకున్నారని.. పవన్ కళ్యాణ్‌ను అడ్డుకున్నట్లు తాము చేయగలమన్నారు. కానీ అలా చేయమని.. జగన్ పర్యటనకు అనుమతులు ఇచ్చామన్నారు. గతంలో కూడా ఏపీలో చాలా చోట్ల జగన్ పర్యటనకు అనుమతి ఇచ్చామని.. ఎలాంటి సంఘటనలు జరిగాయో అందరికీ తెలుసని మాజీ మంత్రి అన్నారు. జగన్ తన పర్యటనలో లా అండ్ ఆర్డర్‌కు ఇబ్బందులు కలిగించారని విమర్శించారు. విశాఖలో మహిళల క్రికెట్ మ్యాచ్ ఉందని... ఇటువంటి సమయంలో జగన్ వస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజీలు కట్టాలని అనుకున్నారని తెలిపారు. నర్సీపట్నం మెడికల్ కాలేజ్ పునాది స్థాయిలో ఉంటే.. వైసీపీ కార్యాలయాలు మాత్రం మహారాజ ప్యాలెస్‌లా కట్టుకున్నారని ఎద్దేవా చేశారు. రుషికొండలో ప్రజా ధనంతో ప్యాలెస్ కట్టారని మండిపడ్డారు. జగన్ కల్తీ మద్యం కోసం మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని దుయ్యబట్టారు. తమిళనాడులో విజయ్ కార్యక్రమంలో 40 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు. గుడివాడ అమర్నాథ్ అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎవరు అడ్డుకుంటారో చూస్తామంటే.. మక్కెలు ఇరగ కొడతామని మాజీ మంత్రి హెచ్చరించారు. ట్టానికి ఎవరూ అతీతులు కారని.. నిబంధన ఉల్లంఘిస్తే చట్టం తన పని చేసుకుపోతుందన్నారు. జగన్ వి వీకెండ్ రాజకీయాలని విమర్శించారు. దేని కోసం కోటి మందితో సంతకాలు చేస్తామని అంటున్నారని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం చేతకాని ప్రభుత్వం కాదన్నారు. జగన్‌కు అక్కడికి వెళ్లడానికి సిగ్గు ఉండాలని విమర్శించారు. హద్దు మీరితే... తోక



ఎలా కట్ చేయాలో చంద్రబాబుకు తెలుసన్నారు. ఇటీవల పెద్దిపాలెంలో ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు అత్యంత రహస్యంగా మీటింగ్ పెట్టారని.. అంత రహస్యంగా సమావేశాన్ని ఎందుకు పెట్టాల్సి వచ్చిందో చెప్పాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు.

# జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

(మొదటి పేజి (తరువాయి)

గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు.ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు. తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.మన దేశ భద్రత, పౌరుల భద్రత కన్నా మరేది ముఖ్యం కాదని మోడీ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రస్తావిస్తూ, నేటి భారతదేశం తన శత్రువులను వారి ఇళ్లలోకే వెళ్లి హతమారుస్తోందని



ప్రధాని అన్నారు. నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ 'వికసిత్ భారత్'ను ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని ప్రధాని అన్నారు. కొత్త విమానాశ్రయం ద్వారా మహారాష్ట్రలోని రైతుల ఉత్పత్తులు మిడిల్ ఈస్ట్, యూరప్ మార్కెట్లతో అనుసంధానించబడుతాయని చెప్పారు.

# బంగారం ధరల దూకుడు.. సరికొత్త రికార్డు

**హైదరాబాద్,అక్టోబర్ 8 :** ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. బంగారం ధర రోజుకో సరికొత్త రికార్డును నమోదు చేస్తోంది. మొన్నటి వరకు 10 గ్రాముల ధర రూ.లక్ష దాటితేనే ఔరా అనుకున్న వాళ్లంతా.. తాజాగా రూ.1.25 లక్షలకు చేరుకోవడం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. అంతర్జాతీయంగానూ పుత్తడి ఔన్సు తొలిసారి 4వేల డాలర్ల మార్కును దాటింది. అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్, ఆ దేశ ఆర్థిక పరిస్థితిపై నెలకొన్న అనిశ్చితులు పసిడికి తాజాగా డిమాండ్ పెంచుతున్నాయి. బంగారం ధర బుధవారం మరింత పెరిగింది. ఒక్కరోజే రూ.2,290 పెరిగి ఆల్‌టైమ్ హైకి చేరింది. బుధవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర తొలిసారి రూ.1,26,070కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,16,750కి చేరింది. మరోవైపు వెండి ధర కూడా బంగారంతో పోటీపడి మరీ పెరిగిపోతోంది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.58 లక్షలుగా ఉందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. పసిడి ధరలు పెరగడానికి అనేక కరాణాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ అధిక టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులకు తోడు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ కూడా ఓ కారణంగా పేర్కొంటున్నాయి. వడ్డీరేట్లను ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఇంకా తగ్గిస్తుందన్న అంచనాల మధ్య మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత సాధనమైన పుత్తడి వైపునకు మళ్లిస్తున్నారు. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. దీంతో పసిడి ధరలు అంతకంతకూ పెరుగుతూ పోతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,780 వద్ద కొనసాగు తోంది. 22 క్యారెట్ల పసిడి రూ.1,12,900 పలుకుతోంది. అటు వెండి సైతం కిలో రూ.1.56 లక్షలు దాటింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 48.62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.79గా ఉంది.అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యంపై టారిఫ్‌ల ప్రభావం, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, కేంద్ర బ్యాంకులు కొనుగోళ్ల కారణంగా సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే పుత్తడి వైపు పెట్టుబడులు మళ్లడమే దీనికి కారణం. దాదాపు రెండేళ్లక్రితం ఔన్సు బంగారం ధర 2 వేల డాలర్ల దిగువనే ఉండేది. అలాంటిది ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలోనే దాదాపు 50



శాతం మేర పెరగడం గమనార్హం. ఈ పెరుగుదలతో పసిడి కొనుగోళ్లకు ప్రజలు వెనకడుగు వేస్తున్నారు. పండగ సీజన్‌లో వ్యాపారాలు తగ్గడంతో ఆభరణ వ్యాపారులు సైతం ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# పేలుడు ఘటనపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి

**అమరావతి,అక్టోబర్ 8 :** కోనసీమ జిల్లాలో బాణసంచా తయారీ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంపై మంత్రి లోకేష్ స్పందించారు. రాయవరంలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనలో ఆరుగురు వ్యక్తులు దుర్మరణం పాలవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మంటల్లో చిక్కుకుని కార్మికులు సజీవ దహనం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీసిందని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కోనసీమ జిల్లాలో బాణసంచా పేలుడు ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. ఘటనలో పలువురు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక అధికారులతో మాట్లాడి బాధితులకు అందిస్తున్న సహాయ



చర్యలను అడిగి తెలుసుకున్నారు మంత్రి. ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. బాణసంచా తయారీ సమయంలో భద్రతా నిబంధనల అమలుపై దృష్టి పెట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు.

# గ్రూప్-1 విద్యార్థులకు అండగా వుంటాం.. కవిత

## ఏ ఒక్కరికీ అన్యాయం జరగరాదు.. 2లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చాలి.

**హైదరాబాద్,అక్టోబర్ 8:** గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. గన్ పార్కు అమరవీరుల స్తూపం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దని చెప్పారు. అభ్యర్థులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. పారదర్శకంగా పరీక్షలు పెట్టండి. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలే ఇచ్చారు. ఇవి తప్పుడు పరీక్షలు. కాంగ్రెస్ కోసం వారిని ఎంపిక చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలి. మిమ్మల్ని విద్యార్థులు నమ్మారు.. వారి పక్షాన నిలబడండి. మూల్యాంకనం సరిగా జరగాలి. కోర్టుల్లో జడ్జీలకు అర్థం అయ్యేదాకా పోరాటం చేస్తాం. గ్రూప్-1 నియామకాలను రద్దు చేసి.. మళ్లీ పరీక్ష నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బుధవారం నిరసనకు దిగారు. నిరుద్యోగులకు మద్దతుగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కొంత మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి గ్రూప్ 1 పెట్టారా అని ప్రశ్నించారు. తెలిసో తెలియకనో గత పదేళ్లలో గ్రూప్ 1 పెట్టలేదన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్ళనే రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్ష రాసిన విద్యార్థులు.. ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులు రాసిన పేపర్లు బయట పెట్టమని అడుగుతున్నారన్నారు. 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినం అని



అంటున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ను స్వయంగా కలుస్తామని.... వ్యవస్థ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులలో నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని హెచ్చరించారు. ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఉందన్నారు. ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై తమకు కోపం లేదని.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే కోపమని కవిత స్పష్టం చేశారు.

# పెట్టుబడులకు ఆమోదం

(మొదటి పేజి (తరువాయి)



ఐటీ, ఇంధనం, టూరిజం, ఎరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి 11వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫో టెక్ డేటా సెంటర్‌కు కు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో ఎఫ్‌డీఐ రాలేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అతిపెద్ద ఫారిన్ ఇన్వెస్టిమెంట్ సాధించడంపై ఐటీ మంత్రి నారా లోకేష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు అభినందనలు తెలియజేశారు. 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు జరిగిన 11 ఎస్ఐపీబీల ద్వారా రూ. 7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. దీని ద్వారా 6.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 3గంటల పాటు సాగిన ఈ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది. భారీ ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కంపెనీలు త్వరగా గ్రౌండ్ అయ్యేలా బాధ్యతను ప్రత్యేక అధికారులు తీసుకోనున్నట్లు వెల్లడించింది. ఇప్పటి వరకు జరిగిన ×ూఎఖఃల ద్వారా రూ.7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. 6.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# జగన్ పర్యటనకు ఆంక్షలు

(మొదటి పేజి (తరువాయి)


వ్యతిరేకమే అని.. తమ స్టాండ్ మారలేదని గుడివాడ అమర్‌నాథ్ తేల్చిచెప్పారు. ప్రజా ఉద్యమంలో భాగంగానే నర్సీపట్నం మెడికల్ కళాశాలకు జగన్ వస్తున్నారని మాజీ మంత్రి విడదల రజనీ తెలిపారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఉండాలన్నది జగన్ ఆలోచన అని అందుకే 17 కళాశాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో 5 కళాశాలలను ఆల్రెడీ ప్రారంభించామన్నారు. నర్సీపట్నం మెడికల్ కాలేజీకి సంబంధించి 2023 సంవత్సరంలో జీఓ నెంబర్ 39 ఇచ్చామని గుర్తుచేశారు.ఈ మెడికల్ కాలేజీని 500 కోట్లతో నిర్మించ నున్నామని జీవో ఇచ్చాం.. ఈ జోవోను చూసి అయినా కూటమి నేతలు మాట్లాడాలి కదా అని ప్రశ్నించారు. నర్సీపట్నంలో ల్యాండ్ లేదని, కాలేజీ లేదని, పర్మిషన్లు లేవని అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ఇలా మాట్లాడిన నేతలు అంతా జగన్ కార్యక్రమానికి రావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. వస్తే వివరాలు అందిస్తామని.. కాలేజీ నిర్మాణం ఎంత వరకు వచ్చిందో కూడా చూపిస్తామని మాజీ మంత్రి విడదల రజనీ పేర్కొన్నారు.

# ప్రధాని శ్రీశైలం పర్యటనపై సమీక్ష



**అమరావతి,అక్టోబర్8 :** ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంత్రులకు సిఎం చంద్రబాబు సూచించారు. విశాఖను మించిన స్థాయిలో కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ నెల 16న ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. మంత్రులు నారా లోకేశ్, బీసీ జనార్దన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా పాల్గొన్నారు. కర్నూలు పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనం చేసుకోనున్నారు. అనంతరం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరులో నిర్వహించే బహిరంగ సభకు హాజరవుతారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని పాల్గొననున్న ఈ సభను విజయవంతం చేయాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా వాతావరణ పరిస్థితులను చూసుకుని.. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రధాని సభకు వచ్చే సభికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని.. ఆహారం, తాగునీటి సౌకర్యం కల్పించాలని స్పష్టం చేశారు. సభకు వచ్చే అప్రోచ్ రోడ్లను పూర్తి చేయాలని.. పార్కింగ్ వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు.

# అమెరికా వెళ్లేందుకు జంకు



**వాషింగ్టన్, అక్టోబర్ 8 :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విద్యార్థి వీసాలపై విధించిన కఠిన ఆంక్షలతో.. వీసాల తగ్గుదలలో భారతీయ విద్యార్థులే అగ్రస్థానంలో ఉన్నట్లు నివేదిక తెలిపింది. బెదిరింపు విధానాలు, ఆంక్షల మధ్య అమెరికా వెళ్లేందుకు భారీతీయ విద్యార్థులు వెనకడుగు వేస్తున్నారు. దీంతో ఈయేడు అమెరికా వెళ్లాలనుకున్న వారు తగ్గారు. ఆగస్టులో అమెరికా సుమారు ఐదోవంతు తక్కువ విద్యార్థి వీసాలు జారీ చేసిందని, దీంతో భారతీయ విద్యార్థుల సంఖ్య పడిపోయిందని ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేన్ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. అమెరికా యూనివర్శిటీల్లో విద్యాసంవత్సర ప్రారంభ నెల అయిన ఆగస్టులో 3,13,138 విద్యార్థి వీసాలను జారీ చేసింది. ఇది 2024 ఆగస్టుతో పోలిస్తే 19.1శాతం తగ్గినట్లు వెల్లడించింది. గతేడాది అమెరికాకు వెళ్లిన విద్యార్థుల్లో భారతీయ విద్యార్థులు అగ్రస్థానంలో ఉన్న సంగతి తెలిసిందే. గతేడాది కన్నా 44.5శాతం తక్కువ విద్యార్థి వీసాలు జారీ అయ్యాయి. అదే సమయంలో చైనా విద్యార్థులకు 84,647 వీసాలను జారీ చేసింది. ఇది భారతీయ విద్యార్థులకు జారీ చేసిన వీసా సంఖ్య కన్నా రెట్టింపు కంటే ఎక్కుగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. అయితే ఈనివేదిక అమెరికాలో విధ్యనభ్యసిస్తున్న మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను ప్రతిబింబించదు. వీరిలో చాలా మది గతంలో జారీ చేసిన వీసాలపైనే నివసిస్తున్నారు. తాజా గణాంకాలు అనేక ముస్లిం దేశాల నుండి విద్యార్థి వీసాలలో గణనీయమైన తగ్గుదల నమోదైనట్లు నివేదిక తెలిపింది. ఇరాన్ నుండి ప్రవేశాలు 86శాతం తగ్గాయి. అమెరికా అధ్యక్షునిగా రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ట్రంప్ శరణార్థులు, వీసాల జారీపై ఆంక్షలు విధించారు. జూన్‌లో విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో విద్యార్థి వీసాల ప్రాసెసింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించాలని రాయబార కార్యాలయాలకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఐటి నిపుణుల కోసం జారీ చేసే హెచ్1బి వీసాల రుసుమును కూడా ట్రంప్ భారీగా పెంచారు. ఈ క్రమంలో అమెరికా అంత సులువు కాదన్న భావనలో భారతీయ విద్యార్థులు ఉన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో, ఇంచార్జ్ ఈవో శశికళ

# యాడికి పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ

**యాడికి, అక్టోబర్ 8 :**
యాడికి మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ కార్యాలయంలో బుధవారం డిప్యూటీ ఎంపీడీవో. ఇంచార్జ్ ఈవో శశికళ, సర్పంచ్ అనురాధ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ ఈవో శశికళ. సర్పంచ్ అనురాధ మాట్లాడుతూ యాడికి మేజర్ పంచాయితీకి అవార్డు రావడం చాలా సంతోషమన్నారు. జిల్లాలో 32 మండలాలు ఉండగా అందులో ఐదు మండలాలలో ఒక్క యాడికి మేజర్ పంచాయితీకి ఉత్తమ అవార్డు రావడం గర్వపడాల్సిన విషయమని అన్నారు. ఈ అవార్డు రావడానికి ఇంచార్జ్ ఈవో శశికళ కృషి చాలాఉందని సర్పంచ్ అనురాధ తెలిపారు. ఇంచార్జ్ ఈవో శశికళ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది కృషితోనే అవార్డు యాడికి పంచాయతీకి వచ్చిందన్నారు. ఇదే విధంగా ప్రతి పంచాయితీలో అభివృద్ధి చేసి అవార్డు తెచ్చుకోవాలన్నారు.

గతంలో ఇంటి పన్నులు వసూలు చేసే బిల్ కలెక్టర్లు వాటిని ఆన్‌లైన్‌లో పెట్టేందుకు ఇబ్బంది పడ్డారని, ప్రస్తుతం సచివాలయాల్లో ఇంటి పన్నులు ప్రజలు నేరుగా చెల్లించవచ్చని ఇన్చార్జివో శశికళ తెలిపారు. అలాగే గ్రామంలో పరిశుభ్రత. దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు. తాగనీటి సమస్య. విద్యుత్ దీపాల సమస్యపై చర్చించారు. అయితే గ్రామసభకు ఒకే వార్డు మెంబర్ హాజరుకావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మేంద్ర, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పురాణ ఇతిహాసాలు మన సంస్కృతికి ప్రతిరూపాలు

**ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలు..**
**భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం.**
**మాజీ రాజ్యసభ సభ్యుడు**
**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి..**



అనంతపురంలో జరిగిన భాగవత సప్తాహం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి

**అనంతపురం రూరల్, అక్టోబర్ 8:**
అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉన్నప్పటికీ అశాంతితో అలమటిస్తున్నాడని, అశాంతితో అలమటిస్తున్న ఆధునిక మానవునికి ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతిని కలిగిస్తాయని రాజ్యసభ మాజీసభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. బుధవారం అనంతపురంలో భాగవత సప్తాహం కార్యక్రమంలో పాల్గొన్న అయన మాట్లాడుతూ రామాయణం జీవన విధానానికి మార్గదర్శనమని, పంచమ వేదంగా ప్రసిద్ధి చెందిన మహాభారతం ప్రపంచంలోనే గొప్ప రాజనీతి శాస్త్రం అని, మహాభాగవతం మోక్ష మార్గాన్ని చూపే గ్రంథమని పేర్కొన్నారు. ఈ పురాణ ఇతిహాసాలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపమన్నారు ఆదర్శ మానవుడు ఎలా ఉండాలో రామాయణం చెబుతుంది. ధర్మార్థ కామమోక్షాలను తెలియజేసే ధర్మ శాస్త్రము, నీతి శాస్త్రము మహాభారతం. మహా భాగవతం మోక్ష శాస్త్రం . ధ్రువుడు, ప్రహ్లాదుడు , ముచికుందుడు, అంబరీషుడు మొదలగు భాగవతోత్తముల కథల ద్వారా విజ్ఞానాన్ని అందించే మోక్ష శాస్త్రమే భాగవతం. భాగవతాన్ని చదివినా,విన్నా ,భాగవత సప్తాహం కార్యక్రమాన్ని నిర్వహించినా మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి. అనేకమంది భాగవతులు నిరంతరము భాగవత సప్తాహ కార్యక్రమంలో పాల్గొంటూ సమాజాన్ని మంచి బాటలో నడిపించాలని చూస్తున్నారు. వీరిలో చాలామంది ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ధర్మ మార్గంలో ధార్మిక ప్రచారం చేస్తున్నారని కొనియాడారు. అటువంటి భాగవతులకు కళాకారుల పింఛను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రేనాటి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మన ధార్మిక సంపద అయిన పురాణ సాహిత్యం మన ఇళ్లలో ఉంటేనే ఏదోఒక సందర్భంలో అధ్యయనం చేస్తామని, ప్రతి ఒక్కరూ మన పురాణ గ్రంథాలు మన ఇంటిలో ఉండేటట్టు చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ భాగవత సప్తాహం కార్యక్రమంలో భాగవతులు చాగంటి బాలకృష్ణారెడ్డి, భాగవత సప్తాహ నిర్వాహకుడు ఎం.అమర్నాథ్, రాజ మునీంద్ర స్వామి, భాగవత సమాజ గౌరవాధ్యక్షులు పత్తిపాటిచిన్న సుబ్బయ్య , రేనాటి నాగేశ్వర్ రెడ్డి, రాజీవ్ రెడ్డి, ప్రభాకర్రెడ్డి పూలనజీర్ , బ్రహ్మానంద రెడ్డి, అమర్నాథ్ రెడ్డి ఉత్తన్న ,బండారు వెంకటేశు, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.



వేరుశనగ పంట పొలాలను పరిశీలిస్తున్న న్యూఢిల్లీ టీం

# ఆముదం పంటపై అగ్రివాచ్ కంపెనీ సర్వే

**ఆత్మకూరు, అక్టోబర్ 8:**
అగ్రి వాచ్ కంపెనీ న్యూఢిల్లీ నుండి ముజాహిద్దీన్ టీం ఆత్మకూరు మండలంలో ఆముదం పంటపై సర్వే నిర్వహించారు. ఆముదం, వేరుశనగ మార్కెట్ పరిమితి గురించి అంచనా వేయడానికి వచ్చారని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. పంటల నుండి వచ్చే ఆయిల్స్ వెలికితీత సర్వే కోం రైతులతో ముఖాముఖి చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆసుపత్రి వద్ద అన్నదానం చేస్తున్న దృశ్యం

# ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 8 :**
నిత్యం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న పేదల ఆకలి తీర్చడానికి నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, శ్రీ సద్గురు సాయినాథ్ మహారాజ్ అన్న ప్రసాద సేవాసమితి నిర్వాహకులు నిర్మలమురళి, ఓబులపతి, చంద్రశేఖర్, నబి రసూల్, కిష్టప్ప సహకారంతో బుధవారం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడం ప్రతి ఒక్కరూ అదృష్టంగా భావించాలన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అనే గొప్పతనాన్ని తెలుసుకోవాలన్నారు. మనం ఎన్ని పనులు కార్యక్రమాలు చేసిన ఆకలి తీర్చుకోవడానికే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ పేదలు ఉన్న ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. అవసరంలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయాలని కోరారు. దాతల సహకారంతో మరింత మందికి అన్నదానం చేయటానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

# జిల్లాస్థాయి పోటీలలో హనకనహాల్ విద్యార్థినుల ప్రతిభ

**అభినందనల వెల్లువ..**

**బెళుగుప్ప, అక్టోబర్ 8:**
అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికా సంరక్షణ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం – నూతన విధానాలు అనే అంశంపై జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో కనేకల్ మండలం హనకనహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బి. నందిని, పి. గీతారెడ్డి మంచి ప్రతిభను కనబరిచి బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. వేణుగోపాల్ తెలిపారు. బుధవారం ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ మాట్లాడుతూ అక్టోబర్ 11వ తేదీన జరుపుకునే అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో చదువుతున్న 8, 9, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులలో బాలికా సంరక్షణ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలు మరియు నూతన విధానాలు అనే అంశం మీద అవగాహన పెంపొందించడానికి విద్యాశాఖ మరియు ఆరోగ్య శాఖ సంయుక్తంగా నిర్వహించిన జిల్లాస్థాయి పోస్టర్ తయారీ పోటీలలో హనకనహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని బి .నందిని ప్రథమ స్థానంలో నిలువగా, వ్యాసరచన పోటీలలో పదవ తరగతి విద్యార్థిని పి.గీతారెడ్డి అనే విద్యార్థి తృతీయ స్థానంలో నిలిచింది. అక్టోబర్ 11వ తేదీన ప్రథమ స్థానంలో నిలిచిన నందిని కు 5వేల రూపాయల నగదు బహుమతిని అలాగే తృతీయ స్థానంలో నిలిచిన పి గీతారెడ్డి కి 2వేల రూపాయల నగుదు బహుమతులని కలెక్టర్ చేతుల మీదుగా విద్యాశాఖ మరియు ఆరోగ్య శాఖ అధికారుల సమక్షంలో అందజేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. వేణుగోపాల్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నందిని, గీతారెడ్డిలను, వారికి మార్గదర్శక ఉపాధ్యాయులుగా వ్యవహరించిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు మేడాప్రసాద్ ను అభినందించారు.



జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థినులు నందిని, గీతారెడ్డిలతో గైడ్ టీచర్ మేడా ప్రసాద్

# సౌభాగ్యదాయిని 'అట్లతద్ది'

## నేడు అట్ల తద్ది



అట్లతద్ది ముఖ్యంగా స్త్రీలు జరుపుకునే పండుగ. 'తదియ' నే 'తద్దె' అంటారు. ఉండ్రాళ్ల తద్దె, అట్ల తద్దె అనేవి అలా వచ్చినవే. ఆశ్వయుజ బహుళ తదియనాడు దీనిని జరుపుకుంటారు. దీనినే ఉయ్యాల పండుగ అనీ, గోరింటాకు పండుగ అనీ అంటారు. ఉండ్రాళ్ళ తద్ది మాదిరే ఈ పండుగకు ముందు రోజు కన్నెపిల్లలు, ముత్తయిదువులు గోరింటాకు అందంగా అలంకరించుకుంటారు. మరునాడు వేకువ జామునే లేచి తలస్నానం చేసి, పూజా మందిరంలో పీఠమును పసుపు, కుంకుమతో అలంకరించి దానిపై బియ్యం పోసి చదునుగా చేసి దానిపై తమలపాకు ఉంచి పసుపుతో చేసిన గౌరీ దేవిని పూజిస్తారు. గంధం, పసుపు, పువ్వులతో పూజిస్తారు. ఆ తర్వాత దేవికి అట్లు, ఇతర పదార్థాలు నైవేద్యంగా పెడతారు. అనంతరం శక్తి కొద్దీ ముగ్గురుకానీ , ఐదుగురు




కానీ ముత్తయిదువులకు వాయినాలు ఇవ్వటం ఆనవాయితీ. ఇలా చేసినందువల్ల గౌరీదేవి అనుగ్రహంతో సుఖాలు, సౌభాగ్యం కలకాలం నిలవడంతో పాటు పుణ్యం వస్తుందని పండితులు చెబుతారు. ఇది అట్లతద్దె జరుపుకోవటంలో ముఖ్య ఉద్దేశ్యం. అట్లతద్దినాడు తెల్లవారు జామున పిల్లలు అన్నం, గోంగూర పచ్చడి , పెరుగుతో కడుపునిండా తింటారు. అట్లతద్దోయ్ ఆరట్లోయ్, ముద్ద పప్పోయ్, మూడట్లోయ్ అంటూ పాడుతూ ఇరుగు పొరుగు స్నేహితులందరితో కలిసి ఆటలు ఆడతారు. ఉయ్యాలలూగుతారు. ఇందులో పెద్దలు కూడా ఉత్సాహంగా పాల్గొంటారు. పెద్దలు మాత్రం పగలంతా ఉపవసించి రాత్రి చంద్రోదయం అయిన తర్వాత మళ్ళీ పూజ చేసి అట్లను గౌరీదేవికి నివేదించి ఆరగిస్తారు.



**అట్లతద్ది కథ ..**
అట్లతద్దికి సంబంధించి ఒక కథ ప్రచారంలో ఉంది. పూర్వం ఒక రాజు కూతురు, మంత్రి కూతురు, సేనాపతి కూతురు, పురోహితుని కూతురు ఎంతో స్నేహంగా కలిసి, మెలిసి ఆడుతూ పాడుతూ ఉండేవారు. ఆ రోజు అట్లతద్ది. రాత్రి చంద్రుడు ఉదయించాక చేసే పూజ కోసం వారు సన్నాహాలు చేసుకుంటున్నారు. పెద్దలంతా రాత్రికి దేవీ పూజ నైవేద్యం కోసం అట్లు వేయడంలో నిమగ్నులయ్యారు. ఇంతలో రాజుగారి కుమార్తె ఆకలితో సొమ్మసిల్లి పడిపోయింది. రాజకుమారుడు తన చెల్లెలి అవస్థ చూసి ఇంద్రజాలం చేశాడు. ఒక అద్దంలో తెల్లని వస్తువు చూపించి అదిగో చంద్రోదయమైంది. అమ్మా కొంచెం పండ్లు తిని సేదతీరి పూజ చేసుకో' అన్నాడు. రాజ కుమార్తె అన్నగారి మాట విశ్వసించి ఆహారం సేవించి పూజ చేసుకుంది. అయితే ఈ పూజ నియమం ఏమిటంటే చంద్రోదయం చూసి అప్పుడు షోడషోపచారాలతో ఉమాదేవిని పూజించిన తర్వాతే ఆహారం తీసుకోవాలి. అందుకే ఈ వ్రతానికి 'చంద్రోదయ ఉమావ్రతం' అని పేరు వచ్చింది. అయితే రాజకుమారి సోదరుని మాటలు నమ్మి వ్రత భంగం చేసింది. ఇది జరిగిన కొద్ది కాలానికి రాకుమారికి పెళ్లయింది. కొంతమంది దుష్టుల మోసం వల్ల ఆమెకు ముసలి భర్త లభించాడు. ఆమె ఎంతో బాధపడింది. వ్రతం చేస్తే మంచి భర్త రావాలి గాని ఇలా ఎందుకు జరిగిందని వాపోయింది. పార్వతీ పరమేశ్వరులను అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రార్థించింది. వారు ఆమె సోదరుడు ఆమెపై ప్రేమతో చేసినదంతా చెప్పారు. అయితే మర్నాడు ఆశ్వయుజ బహుళ తదియ అని ఆ రోజు చంద్రోదయ ఉమా వ్రతం చేస్తే ఆమె సమస్య తీరుతుందని చెప్పారు. ఆమె యధావిధిగా పూజ చేసి అక్షతలు భర్త మీద చల్లగానే ఆయన యవ్వనవంతుడయ్యాడు. కన్నె పిల్లలు ఈ వ్రతం చేస్తే కోరిన వరుడు లభిస్తాడు. వివాహిత స్త్రీలు ఈ వ్రతం చేస్తే ఉమాదేవి అనుగ్రహానికి పాత్రులై సౌభాగ్యంతో తులతూగుతారు.

**అట్లతద్ది అంతరార్థం..**
త్రిలోక సంచారి అయిన నారదముని ప్రోద్బలంతో గౌరీదేవి శివుని పతిగా పొంద గోరి మొదటి సారిగా చేసిన విశిష్టమైన వ్రతమే ఈ అట్లతద్ది. స్త్రీలు సౌభాగ్యం కోసమై చేసుకునే వ్రతం ఇది. చంద్రారాధన వల్ల చంద్రకళల్లో కొలువై ఉన్న శక్తి వ్రతం చేసిన వారికి వస్తుందని, ఆయన అనుగ్రహం చేత స్త్రీ సౌభాగ్యం పెరుగుతుందని, కుటుంబంలో సుఖశాంతులు వర్ధిల్లుతాయని శాస్త్ర వచనం. ఈ పండుగలో అమ్మవారికి అట్లని నైవేద్యంగా పెట్టడంలో ఒక అంతరార్థం దాగి ఉంది. నవగ్రహాల్లోని కుజుడికి అట్లంటే మహా ప్రియం. అట్లను ఆయనకు నైవేద్యంగా పెడితే కుజదోషం పరిహారమై సంసార సుఖంలో ఎటువంటి అడ్డంకులూ రావని నమ్మకం. రుతుచక్రం సరిగా ఉండేలా చేసి కాపాడతాడు. అందువల్ల గర్భధారణలో ఎటువంటి సమస్యలూ ఉండవు. మినపపిండి, బియ్యపు పిండిని కలిపి అట్లను తయారుచేస్తారు. మినుములు రాహువుకు, బియ్యం చంద్రునికి సంబంధించిన ధాన్యాలు. గర్భ దోషాలు తొలగిపోవాలంటే ఈ అట్లనే వాయనంగా ఇవ్వాలి. బియ్యం, మినపప్పు కలిపి చేసిన అట్లను అమ్మవారికి నివేదించటంలో సమస్త గ్రహాలు కూడా శాంతించి జీవితాన్ని సుఖవంతంగా ఉండేటట్లుగా అనుగ్రహిస్తుందని నమ్మకం. అమ్మవారి నైవేద్యం ఆరోగ్యాన్ని, శక్తిని కలిగిస్తుంది. ఆశ్వయుజ బహుళ తదియ నాడు వచ్చే అట్లతద్ది స్త్రీలకు ఎంతో శుభప్రదమయినది. పిల్లలు, పెద్దలు అందరికీ ప్రమోదాన్ని కలిగించే పర్వదినం. ఈరోజున తెల్లవారు జామున మేల్కొని గౌరీదేవి పూజ చేస్తారు. చంద్రదర్శనం అనంతరం శుచియై తిరిగి గౌరీదేవి పూజ చేసి, ఆమెకు 11 అట్లు నైవేద్యంగా ఉంచుతారు. తరువాత ముత్తయిదువులకు అలంకారం చేసి 11 అట్లు , 11 ఫలాలు వాయనంగా సమర్పిస్తారు. అట్లతద్ది నోము కథ చెప్పడము వినడము చేస్తారు. అనంతరమే భోజనం చేస్తారు. 11 రకాల ఫలాలను తినడం , 11 తాంబూలం వేసుకోవడం , 11 ఊయల ఊగడం ఈ పండుగలో విశేషం. గౌరీదేవికి నైవేద్యంగా అట్లు పెడతారు. కనుకనే ఈ పండుగకు 'అట్లతద్ది' అనే పేరు వచ్చింది. పదేళ్లు ఈ వ్రతాన్ని నిర్వహిస్తే ఉద్యాపనం చెప్పుకున్న స్త్రీలకు సంసారంలోని సర్వసుఖాలు లభిస్తాయని నమ్మకం.



వేంకట నాయుడు,
సీనియర్ పాత్రికేయులు,
ముదిగుబ్బ.

# దసరా కానుకలు అందరికీ ఇవ్వాలి

**యాడికి, అక్టోబర్ 8 :**
దసరా కానుకలు పంచాయతీ సిబ్బంది అందరికీ ఇవ్వాలని, కొంతమందికి ఇచ్చి, మిగతా వారికి ఇవ్వక పోవడం ఏంటని పంచాయతీ సిబ్బంది వాపోయారు. యాడికి మండల కేంద్రంలోని మేజర్ పంచాయితీలో దసరా పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే పంచాయతీ అధికారులు, సర్పంచ్, పంచాయతీ సిబ్బందికి కొబ్బరినూనె, చెప్పులు. చీరలు తదితర వస్తువులు ఇస్తుంటారు. అయితే ఈసారి కార్మికురాలు కళావతి ఆ సమయంలో లేకపోవడంతో ఆమెకి ఇవ్వాల్సిన వస్తువులు, చీర ఇవ్వలేదు. అలాగే రామాంజనేయులుకు దుస్తులు ఇవ్వలేదు. వీటిపై అడిగితే అధికారులు స్పందించలేదు. దీంతో బుధవారం సర్పంచ్ అనురాధను మిగతా కార్మికులు కలవగా స్పందించకపోవడంతో కార్మికులు నిరసన తెలిపారు. సిబ్బందికి అందరికీ వస్తువులు ఇవ్వాలని పంచాయతీ సీపర్లు ఇంచార్జ్ ఈవో శశికళ ముందు వాపోయారు. వెంటనే అధికారులు స్పందించి మిగతా వారిని కూడా ఇస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు.

## ఓటమి గెలుపుకు తొలి మెట్టు

**అనంతపురం రూరల్, అక్టోబర్ 8 :**
ప్రతి ఒక్కరికీ ఓటమే జీవితంలో గెలుపుకు తొలి మెట్టు అని ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి,బండారు శ్రావణి,ఎంఎస్ రాజు,అమిలినేని సురేంద్రబాబు,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం శివారు ప్రాంతంలోని ఆర్డిటీ క్రీడా మైదానంలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గత నాలుగురోజులుగా జరిగిన రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల క్రికెట్ పోటీలు బుధవారం ఫైనల్ మ్యాచ్ ముగింపు సమావేశానికి ఎమ్మెల్యేలు ,మాజీ మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల క్రికెట్ పోటీల్లో విన్నర్ గా చిత్తూరు జిల్లా జట్టు, రన్నర్ గా తూర్పుగోదావరి జిల్లా జట్టు నిలిచారు. విన్నర్స్ గా నిలిచిన చిత్తూరు జిల్లా జట్టు కు ట్రోఫీ తోపాటు లక్ష నగదు, రన్నర్స్ జట్టుకు ట్రోఫీ రూ.50 వేలు నగదు ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎంఎస్ రాజు,,బండారు శ్రావణి, అమిలినేని సురేంద్ర బాబు ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ సభ్యులు విజయ్ కుమార్, వెంకటరెడ్డి,జగదీశ్ ,రవితేజ, ,శివ ,యోగి , తదితరులు పాల్గొన్నారు

# వైకాపా అధినేత జగన్‌ని కలిసిన బొంబాయి రమేష్ నాయుడు

**యాడికి, అక్టోబర్ 8 :**
మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బొంబాయి రమేష్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి తాడిపత్రి రాజకీయ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉండాలని ప్రజా సమస్యలపై గళం విప్పాలని వారు కోరారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఎంపీటీసీ సభ్యులు అవుకు నాగరాజు, దూద్ వలి, శశిధర్, చాంద్ బాషా, హరీష్ తదితరులు ఉన్నారు.



వైకాపా అధినేత జగన్‌ని కలిసిన వైయస్సార్‌పార్టీ ఎస్ఇసి మెంబర్ బొంబాయి రమేష్ నాయుడు. నాయకులు

# యాడికి సొసైటీ అధ్యక్షుడు చలమారెడ్డిపై దాడి

**యాడికి, అక్టోబర్ 8 :**
యాడికి తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం లక్ష్మంపల్లి గ్రామానికి యాడికి సొసైటీ అధ్యక్షుడు చల్లమా రెడ్డిపై అదే గ్రామానికి చెందిన కేశవులు దాడి చేసినట్లు సమాచారం. లక్ష్మంపల్లి గ్రామానికి చెన్నకేశవులు కుటుంబానికి సంబంధించిన చందన గ్రామం బంజారాలోని 8.35 ఎకరాల విస్తీర్ణం భూమిని సమస్య భాగ పరిష్కారంపై తహసిల్దార్ కార్యాలయంలో చర్చించడానికి వచ్చారు. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన యాడికి సొసైటీ అధ్యక్షుడు చలమారెడ్డి ఆ సమస్యపై మధ్యలో కలుగచేసుకున్నారు. దీంతో నీకేం సంబంధం అంటూ చలమారెడ్డితో వాగ్వివాదానికి దిగారు. ఇరువురు దాడి చేసుకున్నారు. ఈ విషయం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి అక్కడ విచారణ జరిగింది.

# దేవి రెడ్డి సుదర్శనమ్మ ఉత్తర క్రియల్లో పాల్గొన్న మాజీ మంత్రి ప్రసన్న

**నెల్లూరు, అక్టోబర్ 8:**
ఇందుకూరుపేట మండలం, సోమరాజుపల్లె గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి సీతరామిరెడ్డి సతీమణి దేవిరెడ్డి సుదర్శనమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి ఉత్తరక్రియలలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి,వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులునల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇందుకూరుపేట మండల పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి. ఈ కార్యక్రమంలోస్థానిక వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తర క్రియల్లో పాల్గొని పరామర్శిస్తున్న దృశ్యం



సుదర్శనమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రసన్న కుమార్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి

# ఎంపీపీ, వైస్ ఎంపీపీలపై అవిశ్వాస తీర్మానం పెట్టండి

## అధికారులకు వినతిపత్రం ..

**రోళ్ల, అక్టోబర్ 8:**
రోళ్ల మండల పరిషత్ అధ్యక్షులు కవితతోపాటు, వైస్ ఎంపీపీలు నాగరాజు, రత్నమ్మపై అవిశ్వాస తీర్మానం పెట్టి వారిని తొలగించాలని కోరుతూ మండలంలోని 8 మంది ఎంపీటీసీలు బుధవారం జిల్లా పరిషత్ సిఇఓ, పెనుకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి, స్థానిక ఎంపీడీఓకు వినతిపత్రం అందించారు. మండల గ్రాంట్‌ను ఎంపీటీసీలకు తెలియకుండా ఇతరులకు కేటాయించి తమకు అన్యాయం చేసారని ఎంపీటీసీ లు ఆరోపించారు. కావున వారిని ఆపదవుల నుంచి తప్పించి పాలకవర్గాన్ని రద్దుపరచి కొత్త పాలకవర్గాన్ని ఎన్నుకొనేలా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో రత్నగిరి ఎంపీటీసీ జగదీష్ బాబు, గుడ్డుగురికి ఎంపీటీసీ లింగరాజు, ఎం. రాయపురం ఎంపీటీసీ నాగరాజు, హొట్టేబెట్టా ఎంపీటీసీ శివన్న,కాకి ఎంపీటీసీ లక్ష్మి, రోళ్ల-1ఎంపీటీసీ సౌమ్య, హులికుంట ఎంపీటీసీ సుమ, బిజీహళ్లి ఎంపీటీసీ విశాలాక్షి, తదితరులు ఉన్నారు.


జిల్లా పరిషత్ సిఇఓకు వినతిపత్రం అందిస్తున్న ఎంపీటీసీలు



ఎంపీడీఓకు , రెవిన్యూ డివిజనల్ అధికారికి వినతిపత్రం అందిస్తున్న ఎంపీటీసీలు


ఎండిన వేపచెట్టు

# కూలడానికి సిద్ధంగా ఉన్న వేపచెట్టు

**తలుపుల, అక్టోబర్ 8:**
మండల కేంద్రమైన తలుపుల నడిబొడ్డున పోలీస్ స్టేషన్ సమీపంలోని పురాతన వేపచెట్టు కూలడానికి సిద్దంగా ఉంది. వందేళ్ళకు పైగా వయసు ఉన్న ఈ వేపచెట్టు ఎండిపోయింది. ప్రస్తుతం ఇచే ట్టు సమీపంలో చాలా మంది చిన్న చిన్న వ్యాపారులు వ్యాపారం చేసుకుంటూ ఉంటారు. వేప చెట్టు కూలితే ఊహించని ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి.. ప్రమాదం జరగక ముందే ఎండిన వేపచెట్టును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.


బత్తలపల్లిలో వర్షపు నీటి ప్రవాహం

# బత్తలపల్లిని ముంచెత్తిన భారీ వర్షం

**బత్తలపల్లి, అక్టోబర్ 8:**
బత్తలపల్లి మండలంలో గత రెండు రోజులుగా ఉన్న భయంకరమైన ఎండ వేడిమి నుంచి బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ప్రజలకు ఉపశమనం కలిగించింది. సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభమైన ఈ వర్షం రాత్రి 6.30 వరకు సుదీర్ఘంగా కొనసాగింది.?వర్షంతో పాటు భయంకరమైన ఉరుములు, మెరుపులు రావడంతో ప్రజలు కొంత భయాందోళనకు గురయ్యారు. వర్షం కారణంగా వీధులన్నీ జలమయమయ్యాయి. ముఖ్యంగా టీచర్స్ కాలనీలోకి వెళ్లే దారిలో మోకాలు లోతు నీరు నిల్వ ఉండడంతో ప్రయాణికులు ఆ దారి వెంట వెళ్లేందుకు సాహసించలేదు. నీరు తగ్గుముఖం పట్టిన తర్వాతే రాకపోకలు మొదలయ్యాయి.?ఈ వర్షం అరటి, వరి, వేరుశనగ, కంది పంటలకు ప్రయోజనకరంగా ఉంటుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అయితే, టమోట రైతులు మాత్రం తమ పంటలకు నష్టం జరుగుతుందనే ఆందోళనలో ఉన్నారు. మండలమంతా కాకుండా కొన్ని ప్రాంతాలలోనే వర్షం కురిసిందని రైతులు తెలిపారు.

# వృద్ధుడి ఆత్మహత్య

**రోళ్ల, అక్టోబర్ 8:**
రొళ్ల మండలం కె..బ్యాడిగెరా గ్రామంలో లింగప్ప(59) జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. ఎ ఎస్ హిదయతుల్లా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇంట్లో ఎవరూ లేక పోవడంతో నాలుగు రోజుల క్రితమే చని పోయినట్లు గుర్తించారు. కాగా ఇంటినుంచి దుర్వాసన రావడంతో గ్రామస్థులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు వివరించారు. ఏఎస్ఐ హిదయతుల్లా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## ఎస్ఐ రాజా కుళ్లాయప్ప ..

**గుడిబండ, అక్టోబర్ 8:**
సమాజంలో ప్రతి పౌరునికి చట్టలపై అవగాహనా కల్గి ఉండాలని ఎస్ఐ రాజా కుళ్లాయప్ప పేర్కొన్నారు. మండల పరిధిలోని సి సి గిరి గ్రామంలో బుధవారం ఎస్ ఐ రాజా కుళ్లాయప్ప ప్రజలకు చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి గొడవులకు తావు ఇవ్వకుండా శాంతి వాతావరణంలో జీవనం సాగించాలని చూచించారు. అలాగే గ్రామంలో అక్రమ మద్యం, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని చెప్పారు. శాంతి భద్రతకు విఘాతం కల్గిస్తే అలాంటి వారిపైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.


చట్టాలపై అవగాహన కల్గిస్తున్న ఎస్ఐ రాజా కుళ్లాయప్ప


మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎం టి ఎస్ ఉపాధ్యాయులు

# 1998 ఎంటిఎస్ ఉపాధ్యాయుల విజ్ఞాపన సభ విజయవంతం చేయండి

**అగళి, అక్టోబర్ 8:**
1998 బ్యాచ్ ఎం.టి.ఎస్ ఉపాధ్యాయులు ఈనెల 11వ తేదీన విజయవాడలోని ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్న విజ్ఞాపన సభను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో ఎంటిఎస్ ఉపాధ్యాయులు అందరూ కలిసి చర్చించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1998 బ్యాచ్ ఉపాధ్యాయులు నష్టపోయారని సీఎం నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమపై ప్రత్యేకంగా చొరవ చేపట్టి మా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందులో మా ప్రధానమైన సమస్యలు గత 25 సంవత్సరాలుగా నష్టపోయిన తమకు మానవతా దృక్పథంతో తక్షణమే రెగ్యులర్ చేయాలి.ఉద్యోగ విరమణ కాలపరిమితి 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలు వరకు పొడిగించి 12 నెలల జీతం ఇవ్వాలి.4052మంది ఉపాధ్యాయులలో రిటైర్మెంట్ పొందిన వారికి మినిమం 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలి,అలాగే 1998 బ్యాచ్ ఉపాధ్యాయులు అందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఈ దీక్షకు మండలంలోని ప్రతి ఎం టీ ఎస్ టీచర్ హాజరు కావాలని కోరారు.


పదేయడానికి మొక్కలను సిద్ధం చేసిన నర్సరీ యజమానులు

# నారు పడేస్తున్న నర్సరీ యజమానులు

**బత్తలపల్లి, అక్టోబర్ 8 :**
వర్షాభావం కారణంగా రైతులు నారు మొక్కలను కొనుగోలు చేయకపోవడంతో నర్సరీ యజమానులు నారు మొక్కలను దిబ్బల్లో పడేస్తున్నారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలో దాదాపు 50 నర్సరీలు ఏర్పాటు చేసుకున్నారు. అందులో ప్రతి నర్సరీ యజమాని రైతులకు అందుబాటులో ఉండేలా వంగ, టమోటా, మిరప, పూల నారలను సిద్ధం చేసుకున్నారు. అయితే వర్షాభావంతోపాటు బోరు బావులలో నీరు అడుగంటి పోవడంతో మొక్కలను తీసుకువెళ్లేందుకు రైతులు ముందుకు రావడంలేదు. దీంతో నర్సరీలలో పెరిగిన మొక్కలు ఎటూ కాకుండా పోతున్నాయి. నర్సరీలలోని ట్రేలలో నారు విత్తనం వేస్తే అందులో 25 రోజులకు నారు మొక్క సిద్ధమవుతుంది నెల రోజులలోపు వాటిని రైతులు కొనుగోలు చేయాల్సి ఉంటుంది.
ఇలా 50 నర్సరీలలో దాదాపుగా మూడు కోట్లకు పైగానే మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. దీంతో నర్సరీ యజమానులు దాదాపుగా రూ.1కోటి 50 లక్షలకుపైగా నష్టపోతున్నట్లు వారు వాపోతున్నారు. దీంతో నర్సరీ యజమానులు అప్పులు పాలవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు నర్సరీ యజమానులు కోరుతున్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

## అంతర్ రాష్ట్ర కోఆర్డినేటర్ మంజునాథ్..

**అగళి, అక్టోబర్ 8:**
మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామంలో వాల్మీకి జయంతిని మంగళవారం వాల్మీకి సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాల్మీకి సంఘం అంతరాష్ట్ర కోఆర్డినేటర్ మంజునాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ వాల్మీకి సంఘం యువకులు ఆయనకు ఘన స్వాగతం పలికి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వాల్మీకి జయంతిని పురస్కరించుకొని ఆదివారం వాల్మీకి కులస్తులు ఇరిగేపల్లి గ్రామంలో వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ప్రదర్శించి ప్రత్యేక పూలతో చూడముచ్చటగా అలంకరించి వాల్మీకి కుల బాంధవులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బస్టాండ్ నుండి వాడవాడలో ఊరేగింపు నిర్వహించారు. వాల్మీకి సంఘం సభ్యులు యువకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జెండాలను చేతబోని వాల్మీకి మహర్షిని స్తుతిస్తూ జయ జయ ధ్వనులతో నినాదాలు చేశారు.మహిళలు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు, వచ్చిన భక్తాదులందరికి అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమాన్ని అత్యద్భుతంగా నిర్వహించడానికి వాల్మీకి సంఘం యువకులు చేసిన కృషి అభినందనీయం అని వీక్షిస్తున్న ప్రజలు అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోదరుడు యువనాయకుడు మంజుచరణ్,మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నందరాజనపల్లి నింగన్న, మాజీ ఉప సర్పంచ్ రామచంద్రప్ప,డీలర్ డైరీ గోవిందప్ప,వాల్మీకి సంఘం సోదరులు సోదరీమణులు ఇరిగేపల్లి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


మహర్షి వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగిస్తున్న వాల్మీకి సోదరులు, గ్రామ పెద్దలు


వాల్మీకి సంఘం నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

# పాక్ నయవంచక విధానాలు!

ఆపరేషన్ సిందూర్ ద్వారా చావుదెబ్బతిన్న పాకిస్థాన్...కాల్పుల విరమణ ఒప్పందాన్ని తెరపైకి తెచ్చి, మరింత నష్టం జరక్కుండా చూసుకుం. లేకుంటే భారత్ చేతిలో చావుదెబ్బ తినివుండే. కానీ ఇప్పుడా విషయం మరచిపోయాం. మళ్లీ యుద్ధ ప్రేలాపనలు పేలుతోంది. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దెబ్బను రుచి చూసినా.. పాకిస్థాన్ ప్రగల్బాలు మాత్రం ఆపట్లేదు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాటలే ఇందుకు నిదర్శనం. భారత్‌తో మళ్లీ యుద్ధం జరిగే అవకాశాలను తోసిపుచ్చలేమన్నారు. అయితే, ఈసారి యుద్ధం వస్తే తాము అనుకూల ఫలితాలు సాధిస్తామంటూ బీరాలు పలికారు. నేను ఉద్రిక్తతలను కోరుకోవట్లేదు. కానీ, ముప్పు పొంచి ఉన్నమాట వాస్తవం. భారత్‌తో యుద్ధం అవకాశాలను కొట్టిపారేయ లేం. కానీ, ఈసారి యుద్ధం జరిగితే.. గతంలో కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తాం అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్‌కు ఇటీవల భారత్ ఆర్మీ చీఫ్ గట్టి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి బదులిస్తూనే ఖవాజా ఈ విధంగా కవ్వింపులకు పాల్పడ్డారు. ఇటీవల భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివే మాట్లాడుతూ.. భారత్ పూర్తి సన్నద్ధంగా ఉం. ఆపరేషన్ సిందూర్ 1.0లో మారిగా ఈసారి సహనం ప్రదర్శించబోం. పాక్ ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే. లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుంది జాగ్రత్త అని జనరల్ ద్వివే గట్టిగా హెచ్చరించారు. అయితే వీటిని ఓ హెచ్చరికగా తీసుకుని జాగ్రత్తగా ఉండాల్సిన పాక్ నేతలు తరచూ మాటలు పేలుతూనే ఉన్నారు. ఇదంతా కేవలం అమెరికా అండచూసుకునే అని వేరుగా చెప్పనక్కరలేదు. అమెరికా కూడా గతాన్ని మరచి పాక్‌కు పాలుపోసి పెంచుతోం. ఎందుకంటే ద్రోహం, వంచనకు మారుపేరు పాకిస్తాన్. ఇన్నాళ్లు కష్టకాలంలో ఆర్థికంగా, సైనికంగా రక్షిస్తూ వస్తున్న డ్రాగన్ కంట్రీ చైనాకు పాకిస్తాన్ నమ్మకద్రోహం చేస్తోం. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లు అమెరికా పంచన చేరి, చైనా ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు. రెండుదేశాల మధ్య పాకిస్తాన్ డేంజరస్ గేమ్ ఆడుతోం. ఇటీవల, పాకిస్తాన్ ట్రంప్‌తో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగు తోం. ముఖ్యంగా, ఇరు దేశాల మధ్య ఖనిజ ఒప్పందం కురిం. దీంతో బలూచిస్తాన్ ప్రాంతంలోని రేర్ ఎర్త్ మినరల్స్,రాగి వంటి లోహాలను అమెరికా కొల్లగొట్టడానికి చూస్తోం. దీనికి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రత్యక్షంగా సహకరిస్తోం. నిజానికి ఇంతకాలం చైనాతో చెట్టాపట్టాలేసుకుని తిరిగిం. ఆపరేషన్ సిందూర్ లో కూడా చైనా సాయం తీసుకుం. అమెరికా దగ్గరకు పిలిచి ముద్దు చేయడంతో ఇప్పుడు చైనాకు చెక్ పెట్టి అమెరికా పంచన చేరిం. అమెరికా, పాకిస్తాన్ స్నేహం భారత్‌కు ఇబ్బందులు తెచ్చిపెట్టే అవకాశం ఉం. ఇప్పటికే అమెరికా మద్దతుతో పాక్ బలుపు మాటలు మాట్లాడుతోం. ఇక పస్నీ ద్వారా భారత వ్యూహాత్మక ఓడరేవు చాబహార్‌ని కౌంటర్ చేయవచ్చు. అమెరికా స్నేహం పాకిస్తాన్‌కు మిలిటరీ, ఇంటెలిజెన్స్ వంటి వ్యూహాత్మక సహకారాన్ని అంంచవచ్చు. ఈ చర్యల ద్వారా పాకిస్తాన్తన రక్షణ ఒప్పందాలను మెరుగు పరుచుకోవచ్చు. పాకిస్తాన్ భౌగోళిక రాజకీయ విశ్వాసాన్ని పెంచుతుం. భారత్‌తో పోలిస్తే తన స్థానాన్ని బలోపేతం చేస్తుం. ఈ చర్యలు ఇరాన్‌కు కూడా ప్రమాదకరమే. ఇరాన్ షిప్పింగ్ లైన్లపై అమెరికా నిఘా పెరుగుతుం. అమెరికా, పాక్ బంధంపై భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉం. ట్రంప్ ఇప్పుడు భారత్‌ను ఇబ్బంది పెట్టే ఏ చర్యను కూడా వదలడం లేదు. నిజానికి పాకిస్తాన్ ద్వారా అరేబియా సముద్రానికి మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని 60 బిలియన్ డాలర్లతో చైనా చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రారంభించిం. బలూచిస్తాన్‌లో గ్వాదర్ పోర్టును నిర్మించిం. అయితే, ఇప్పుడు ఈ గ్వాదర్ పోర్టుకు కేవలం 70 మైళ్ల దూరంలో అమెరికాతో కసి పస్నీ ఓడరేవును నిర్మించేందుకు పాకిస్తాన్ సిద్ధమైం. ఇ భారత్ ఇరాన్‌లో నిర్మిస్తున్న చాబహార్ పోర్టుకు కేవలం 178 మైళ్ల దూరంలోనే ఉం. చైనా, భారత్, ఇరాన్, ఇరాన్, సౌదీ అరేబియా వంటి దేశాలకు కీలమైన ఈ వ్యూహాత్మక స్థానాన్ని పాకిస్తాన్ అమెరికాకు స్థానం కల్పిస్తోం. ఈ ఓడరేవు అరేబియా, హిందూ మహాసముద్రంలోని సముద్ర భద్రతకు కూడా చిక్కులు కల్పిస్తుంది. ఈ పస్నీ ఓడరేవు ద్వారా బలూచిస్తాన్‌లోని ఖనిజ సంపదను అమెరికాకు తరంచవచ్చని పాకిస్తాన్ భావిస్తోంది. అయితే, ఇప్పటి వరకు దీనిపై రెండు దేశాలు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఒక వేళ కార్యరూపం దాల్చితే, చైనాతో పాటు భారత్ ప్రయోజనాలకు కూడా తీవ్ర భంగం కలిగించవచ్చు. దీని నిర్మాణానికి 1.2 బిలియన్ డాలర్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ ఓడరేవు బ్యాటరీ టెక్నాలజీ, క్షిపణుల తయారీ, అధునాతన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల్లో ఉపయోగించే రాగి, యాంటిమోనీ, నియోడైమియం వంటి ఖనిజాల ఎగుమతులకు గేట్‌వేగా మారుతుం. సెప్టెంబర్ 8న పాకిస్తాన్ మిలిటరీ ఇంజనీరింగ్ కార్ప్స్‌తో 500 మిలియన్ల అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. పాకిస్తాన్ ఈ ఖనిజాల షిప్‌మెంట్‌ను మిస్సోరీకి చెందిన జా స్ట్రాటజిక్ మెటల్స్‌కి ఎగుమతి చేసిం. అమెరికాను మచ్చిక చేసుకుని భారత్‌పై పగతీర్చుకోవడానికి పాక్ వెనకాడకపోవచ్చు. ఆ దేశ రక్షణమంత్రి, ఆర్మీ చీఫ్‌లు అడపాదడపా చేస్తున్న వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవాల్సిందే.


**- నల్లమాడ బాబ్‌జాన్,**
**సీనియర్ పాత్రికేయులు.**

# పెదయ్య స్వామి ఆశీస్సులతో రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలి

## ఘనంగా శ్రీ ఆర్వేడుపట్నం పెదయ్య స్వామి జల్దిపూజ.. యల్లమ్మ సాగు మహోత్సవం మంత్రి సత్యకుమార్ యాదవ్..

**తాడిమర్రి, అక్టోబర్ 8:**
తాడిమర్రి మండల కేంద్రంలో శ్రీ ఆర్వేడు పట్నం పెదయ్య స్వామి జల్ది పూజ ఘనంగా నిర్వహించారు. యల్లమ్మ సాగు మహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా శ్రీ పెదయ్య స్వామి,యల్లమ్మ అమ్మవారికి పంచామృత అభిషేకం, అంకురార్పణ, కళ్యాణోత్సవం, పూర్ణాహుతి, మహామంగళహారతి వంటి పూజలలో పాలుపంచుకున్నారు. ఆయనతో పాటు స్థానిక ప్రజలు, భక్తులు, గ్రామ పెద్దలు, కుల గురువులు, గణాచార్యులు, గొల్లు, కాపులు, అనేక వంశస్తులు భక్తిశ్రద్ధలతో ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. పెద్దయ్య స్వామి పరస సందర్భంగా జరిగిన సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ %-% 77 గుడికట్లలో వెలసిన ఏకైక దైవం శ్రీ ఆర్వేడు పట్నం పెదయ్య స్వామి. ఈ దైవ పరుసలో వేలాదిమంది సోదర సోదరీమణులు ఒకే చోటకు చేరి ఐకమత్యాన్ని చాటుతున్నారు. మన సమాజమంతా ఒక్కటేనని, మన సాంప్రదాయాలు, మన సంస్కృతి ఎంత గొప్పవో ఈ ఉత్సవం ద్వారా ప్రతిఫలిస్తోంది. మన భవిష్యత్ తరాలకి ఈ పరస వైశిష్టత, ప్రాశిష్టతను పరిచయం చేయడం మనందరి బాధ్యత, అని అన్నారు.అలాగే శ్రీ పెదయ్య స్వామి ఆశీస్సులు అందరిమీద ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని, రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నాను. ఈ దిశగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, కూటమి ప్రభుత్వానికి కూడా పెద్దయ్య స్వామి ఆశీర్వాదం లభించాలని ప్రార్థిస్తున్నాను, అని మంత్రి అన్నారు. మంత్రి ఈ సందర్భంగా మూడు వంశస్తుల కృషిని అభినందిస్తూ, ఈ మహోత్సవం మన ఐకమత్యానికి ప్రతీక. మనమంతా ఒకటిగా ఉంటేనే సమాజం మనల్ని గౌరవిస్తుంది. ఈ ఐకమత్యం ఎప్పటికీ కొనసాగాలని ఆశిస్తున్నాను, అని చెప్పారు. ఈ కార్యక్రమంలో, ఆర్వేటి ఆనంద్, మోదుగులకుంట కాటమయ్య,తాడిమర్రి బిజెపి అధ్యక్షుడు దేవర రాము, గంగాధర, ఆర్వేటి సదా, కొంక నాగార్జున, బిళ్లే చంద్ర,అనుగుర్తి రమణ, చిల్లకాటమయ్య, వేలాదిమంది భక్తులు, వేలాది కురుబకలస్తులు. కుల బంధువులు కూటమి నాయకులు, కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్


పూజలు నిర్వహిస్తున్న కూటమినేతలు

# కారు ఢీకొని వ్యక్తి మృతి

**ముదిగుబ్బ, అక్టోబర్ 8:**
ముదిగుబ్బ మండలం పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పొడరాళ్లపల్లి సమీపంలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. బుక్కపట్నం మండలం గసికవారిపల్లి గ్రామానికి చెందిన వడ్డే రమణ (42) ముదిగుబ్బ నుండి స్వగ్రామానికి మోటార్‌సైకిల్ పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో రమణ అక్కడి కక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో పట్నం పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. ఘటనపై దర్యాప్తు చేపట్టారు.



## పన్నుల వసూలు ద్వారా పంచాయతీ వనరులు పెంచుకోవాలి

### డిప్యూటీ ఎంపీడీవో జయరాముడు..


మాట్లాడుతూ డిప్యూటీ ఎంపీడీవో జయరాముడు

**పెద్దకడబూరు, అక్టోబర్ 8 :** వివిధ రకాల పన్నులు, పన్నేతర మార్గాల ద్వారా పంచాయతీకి వనరులు పెంచుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో జయరాముడు వెల్లడించారు. బుధవారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామ పంచాయతీకి సొంత వనరులు ఎలా పెంచుకోవాలి అనే దానిపై సర్పంచులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో జయరాముడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే సొంతంగా వివిధ మార్గాల ద్వారా వనరులు పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా పన్నులు, పన్నేతర ద్వారా పంచాయతీకి ఆదాయాన్ని సృష్టించుకోవాలన్నారు. పంచాయతీ పరిధిలో ఉన్న నివాస, వ్యాపార భవనాలు, వ్యవసాయ భూములపై పన్నులు వసూలు చేయాలన్నారు. సినిమాలు, జాతర, ఉత్సవాలు ద్వారా వినోదం పన్నులు విధించవచ్చునన్నారు. వృత్తి చేసుకునే వారిపైన, హోర్డింగ్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలపై వంటి వాటిపై కూడా పన్నులు విధించవచ్చునన్నారు. నీటి సరఫరా, విద్యుత్ వినియోగంపై కూడా పన్నులు విధించి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. పంచాయతీకి చెందిన దుకాణాలు, కమ్యూనిటీ హాలు, విద్యుత్ దీపాలు, నిబంధనలు పాటించని వారిపై కూడా జరిమానాలు విధించడం, బ్యాంకు వడ్డీ, విరాళాలు, బాండ్లు తదితర వంటి పన్నేతర ద్వారా కూడా పంచాయతీకి వనరులు పెంచుకొని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షలు లక్ష్మీనారాయణ, మహేష్, సర్పంచులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతులకు హాజరైన సర్పంచులు, సచివాలయ సిబ్బంది

## 2029లో వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం


### వైసీపీ రాష్ట్ర కార్యనిర్వహక మండలి సభ్యులు పురుషోత్తం రెడ్డి ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 8 :** 2029 లో మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్మోహన్ రెడ్డిని, మంత్రాలయం ఎమ్మెల్యేగా వై. బాలనాగిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు ఆర్. పురుషోత్తం రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు వైసీపీ రాష్ట్ర కార్యనిర్వహక మండలి సభ్యులుగా అవకాశం కల్పించడంతో బుధవారం తాడేపల్లి వైసీపీ కేంద్ర పార్టీ కార్యాలయంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పెద్దకడబూరు వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డితోపాటు ముఖ్య నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.


వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను కలిసిన వైసీపీ ఎస్సీ నాయకులు ముక్కరన్న, బొగ్గుల అర్లప్ప


వైసీపీ అధినేత జగన్‌ను సన్మానిస్తున్న వైసీపీ రాష్ట్ర కార్యనిర్వహక మండలి సభ్యులు పురుషోత్తం రెడ్డి

ఈ సందర్భంగా వైఎస్. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు కూడా రాబోయే రోజుల్లో న్యాయం జరిగేలా కృషి చేస్తామని మాట ఇచ్చారన్నారు. కర్నూలు జిల్లాలోని రాజకీయ పరిస్థితిని గురించి జగన్ కు వివరించినట్లు తెలిపారు. 2029 లో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని జగన్ చెప్పామని, ఖచ్చితంగా అవకాశం కల్పిస్తామని జగన్ హామీ ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచులు రామాంజనేయులు, చంద్రశేఖర్, వైసీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రఘురామ్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న, వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, వైసీపీ మండల కోశాధికారి బ్రహ్మయ్య ఆచారి, వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొగ్గుల అర్లప్ప తదితరులు పాల్గొన్నారు.


వైసీపీ అధినేత జగన్‌ను కలిసిన వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి


వైసీపీ అధినేత జగన్ కలిసిన దొడ్డిమేకల గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, పెద్దకడబూరు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు


వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న పెద్దకడబూరు మండల వైసీపీ నాయకులు

## ఎస్జీఎఫ్ మండలస్థాయి క్రీడల్లో పాల్గొనండి

### ఎంఈవో - 2 రామమూర్తి..

**పెద్దకడబూరు, అక్టోబర్ 8 :** స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండలస్థాయి అండర్ - 14 మరియు అండర్ - 17 విభాగాలలో బాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో - 2 రామమూర్తి వెల్లడించారు. బుధవారం పెద్దకడబూరులోని ఎమ్మార్సీలో ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండలస్థాయి ఆటల పోటీలు ఈ నెల 9, 10 తారీఖులలో నిర్వహిస్తామన్నారు. ఈ నెల 9న పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుతాయని తెలిపారు. ఖోఖో, కబడ్డీ, షాట్ ఫుట్, లాంగ్ జంప్, హై జంప్ వంటి పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 10న పెద్దకడబూరులోని ఏపీ మోడల్ స్కూల్ నందు యోగా, షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, 100 మీటర్, 200 మీటర్లు, 400, 800, 1500 మీటర్లతోపాటు 3 కిలోమీటర్ల పరుగు పందెం పోటీలు, జావిలింగ్ త్రో నిర్వహిస్తామన్నారు. మండలంలో ఉన్న అన్ని జెడ్పీ పాఠశాలలు, కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూళ్ల వ్యాయామ ఉపాధ్యాయులు ఆటల పోటీల్లో పాల్గొనే విద్యార్థుల వివరాలను ఫిజికల్ డైరెక్టర్ కృష్ణకు అందజేయాలని కోరారు. మండలస్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించారు.



ఎస్జీఎఫ్ మండలస్థాయి పోటీల వివరాలు వెల్లడిస్తున్న ఎంఈవో - 2 రామమూర్తి

## 12 నంద్యాలలో మందకృష్ణ పర్యటన విజయవంతం చేయండి

**కోసిగి అక్టోబర్ 8:** ఎస్సీ వర్గీకరణ సాధించి మొదటి సారిగా ఈనెల 12 తేదీ నంద్యాలలో జరుగునున్న భారీ బహిరంగ సభలో పాల్గొననున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందా క్రిష్ణ మాదిగకు సంఘీభావంగా మంత్రాలయం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు నుండి మాదిగలు భారీ ఎత్తున తరలిరావాలని నియోజకవర్గం నాయకులు సల్మాన్ రాజు, సామేల్, దేవన్న, జయన్న, రాజు పిలుపునిచ్చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ మంద కృష్ణ తోనే సాధ్యమైందని వారు అన్నారు. ఈనెల 12వ తేదీన నంద్యాల జరిగే బహిరంగ సభను 4 మండలాల్లో ఉండే దళిత సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాము,క్రిష్ణా, ప్రకాష్, వంశ్రకన్న, హనుమంతు, బసవరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి

### సీపీఎం సంతకాల సేకరణ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 8 :** పెద్దకడబూరు గ్రామంలోని ఆదోని ప్రధాన రహదారిలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ముఖద్వారం నుంచి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలని సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ముఖద్వారం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న మాట్లాడుతూ పెద్దకడబూరు గ్రామ బైపాస్ రహదారి అస్తవ్యస్తంగా ఉందన్నారు. చినుకు పడితే చాలు చిత్తడిగా మారుతుందని తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులు ముఖద్వారం నుంచి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు సీసీ రోడ్డు, ఇరువైపులా డ్రైనేజీ నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే కురువ వీధిలో కేటీ శివన్న ఇంటి నుంచి పంచాయతీ కట్ట వరకు సీసీ రోడ్డు నిర్మించాలని కోరారు. పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఈ నెల 13న మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్నా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పర ఈరన్న తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న


సంతకాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

## షరతులు లేకుండా ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు కట్టించుకోవాలి

### డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ రూమ్ ఎందు ధర్నా..

**ఆదోని, సెప్టెంబర్ 8:** షరతులు లేకుండా, ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు కట్టించుకోవాలని డిఎస్ఎఫ్ అన్నారు. ఈ మేరకు డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ రూమ్ ఎందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్‌బాలు మాట్లాడుతూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు కళాశాల ఫీజుతో సంబంధం లేకుండా పరీక్ష ఫీజు కట్టించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో తల్లిదండ్రులు వలస వెళ్లి బతికే పరిస్థితి ఉందన్నారు. పిల్లలను ఇక్కడ చదివిస్తున్నారు కావున, విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పరీక్ష ఫీజు కట్టించుకోవాలని అన్నారు. అయితే ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఫీజు కట్టించుకోవాలని కోరిన విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించడం విచారకరమన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మేనేజ్మెంట్ ప్రిన్సిపల్‌ను తొలగించాలని ఆర్ట్స్ కళాశాల మేనేజ్మెంట్ దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎఫ్ నాయకులు చిన్న రమేష్ సురేష్ అరుణ్ సుకుమార్ రాజు కిరణ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న విద్యార్థులు


ప్రిన్సిపాల్ కార్యముందు ధర్నా చేస్తున్న విద్యార్థులు

## ప్రధాని మోదీ కర్నూలు పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### కర్నూలులో ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష .. అడిషనల్ డిజి ఎన్.మధుసుధన్ రెడ్డి..

**ఆదోని, అక్టోబర్ 8:** ఈనెల 16వ తేదీ కర్నూలులో ప్రధాని మోదీ పర్యటనకు పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేయాలని అడిషనల్ డిజి ఎన్.మధుసుధన్ రెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. బుధవారం మోదీ పర్యటన ఏర్పాట్లపై ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు వద్ద ఉన్న ఏరోవన్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. అడిషనల్ డిజి మధుసుధన్ రెడ్డి గూగుల్ రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. ఓర్వకల్లు మండలం నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరిలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ, తదితర ప్రదేశాల గురించి కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను అడిగి తెలుసుకున్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాలు , హెలిప్యాడ్, బహిరంగ సభ, వాహనాల డైవర్సన్స్ ల తదితర విషయాల గురించి అడిషనల్ డిజి, ఐజి, డిఐజిలకు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ వివరించారు. ప్రధాని మోదీ పర్యటించే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అడిషనల్ డిజి గారు ఆదేశించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిజి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కానిస్టేబుల్ స్థాయి నుండి ఆ పై స్థాయి అధికారులను మాత్రమే ప్రధాని పర్యటన బందోబస్తు విధులకు కేటాయించాలన్నారు. విధులు కేటాయించిన పోలీసు అధికారులు మానిటరింగ్ చేస్తూ ఉండాలన్నారు. పూర్తి భాద్యత వహించాలన్నారు. అనంతరం ఓర్వకల్లు నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరిలో పర్యటించారు. భద్రత ఏర్పాట్లను డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలన చేశారు. ఈ సమావేశంలో ఐజి శ్రీకాంత్, డిఐజిలు కోయప్రవీణ్, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి , ఎస్పీలు విక్రాంత్ పాటిల్ , షెల్కే నచికేత్ విశ్వనాథ్, కృష్ణకాంత్ , మణికంఠ చందవోలు , దేవరాజ్, ధీరజ్ కునుబిల్లి, దీపికాపాటిల్, ట్రైనీ ఐపియస్ లు, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా , కృష్ణమోహన్, డిఎస్పీలు, ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.






కర్నూలు జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అడిషనల్ డిజి ఎన్.మధుసూదన్ రెడ్డి. డ్రోన్ల ద్వారా పరిశీలిస్తున్న దృశ్యం


మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న దృశ్యం

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**కోసిగి, అక్టోబర్ 8:** కోసిగి కడపాలెం వీధిలోని కింద మారెమ్మ దేవి ఆలయ సమీపంలో నివాసముంటున్న కే వీరేష్ ఆచారి(41) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన 23 ఏళ్ల పాటు ప్రతి ఏటా శివ మాల ధరించి గురు స్వామిగా కీర్తి ప్రఖ్యాతలు పొందారు. ఆయన

అకాల మరణంతో ఆయన శిష్యబృందం మృతదేహానికి సంతాప ప్రకటించారు. శిష్యులందరూ చేయి చేయి కలిపి రూ. 18వేలు ఆర్థిక సాయం ను మృతిని భార్య లక్ష్మీదేవికి అందజేశారు. మృతునికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సుబ్బారెడ్డి

# ఉపాధి కూలీలకు ఈకేవైసీ తప్పనిసరి

**ఎంపీడీవో సుబ్బారెడ్డి..**

**దువ్వూరు, అక్టోబర్ 8:**
ఎంపీడీవో సభా భవనంలో ఉపాధి హామీ సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇక నుండి ఉపాధి హామీ పనులు చేయాలి అంటే ప్రతి కూలీ ఈకేవైసీ కచ్చితంగా చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. ఈకేవైసీ చేసుకొని కూలీలు మీ ఫీల్డ్ అసిస్టెంట్ లను గాని, మేట్ల గాని వెంటనే సంప్రదించాలని తెలిపారు. నాలుగు రోజులుగా ఉపాధి హామీ సిబ్బంది ఈకేవైసీ నీ ప్రతి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ల ద్వారా చేస్తున్నామని, మొత్తం మండలంలో కూలీలు 13478 మంది ఉంటే ప్రస్తుతం 6092 మందికి ఈకేవైసీ పూర్తి చేశామని ఆయన తెలిపారు. మిగతావి కూడా త్వరలో పూర్తి చేస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మీనారాయణ , ఇందిరా ప్రియాంక , టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు



మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు

# రోడ్డు ప్రమాదం మృతుని కుటుంబానికి పరామర్శ

**డీసీసీబీ చైర్మన్ మంచూరు ..**

**అట్లూరు, అక్టోబర్ 8:**
మండలంలోని వేములూరు గ్రామానికి చెందిన, బత్తల వెంకటసుబ్బయ్య సోమవారం రాత్రి కడప- తిరుపతి ప్రధాన రహదారి మెయిన్ రోడ్డు ఒంటిమిట్ట సమీపాన గుర్తు తెలియని వాహనం ఢీకొని రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతదేహాన్ని బుధవారం వేములూరు గ్రామానికి తీసుకురాగా విషయం తెలుసుకున్న ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి స్వగ్రామం అయిన వేములూరు గ్రామానికి హుటాహుటిన బుధవారం రాత్రి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అధైర్యపడొద్దు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మంచూరు సూర్యనారాయణ రెడ్డి వెంట అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, కార్యకర్తలు కూటమి నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**విజయవాడ:అక్టోబర్ 8**
నెల్లూరు జిల్లా బోగోలు మండలం చెంచులక్ష్మి పురం గ్రామం నందు గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కొంతమంది పేడ పూసినటువంటి ఘటన జరగడం దురదృష్టకరం, భారతీయ నాయకుల్లో ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఈ విధంగా అగౌరవపరచడం శోచనీయమని అర్పిఐ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.బ్రహ్మానందరెడ్డి అన్నారు.

# మెలియాపుట్టిలో పిడుగు పడిన ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్పీ

**మెలియాపుట్టి, అక్టోబర్ 8:**
పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలం గంగరాజపురం గ్రానైట్ కంపెనీ వద్ద ఇటీవల పిడుగు పడిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు బుధవారం మధ్యాహ్నం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే ఎంజీఆర్ అధికారులతో మాట్లాడుతూ, గ్రానైట్ యజమానులు ప్రమాదాల పట్ల అవగాహన కల్పించి, తగిన భద్రత కల్పించాలని సూచించారు. మృతిచెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు.
అలాగే మెలియాపుట్టి మండలం గంగరాజపురంలో ఇటీవల పిడుగుపడి ముగ్గురు మరణించిన ఘటనపై జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి బుధవారం మధ్యాహ్నం క్లూస్ టీంతో కలిసి పరిశీలించారు. ఈ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశాలు, వాటి నియంత్రణ చర్యలపై స్థానిక పోలీసు అధికారులతో ఆయన చర్చించారు. పిడుగుల నివారణకు గ్రానైట్ యజమానులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి సూచించారు. మెలియాపుట్టి మండలంలో పిడుగుపాటుకు గురైన క్షతగాత్రులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి బుధవారం టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. బాధితుల కుటుంబాలను కలిసి, జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సహాయం అందిస్తామని, ఆందోళన చెందవద్దని కలెక్టర్, ఎస్పీ బాధితులకు ధైర్యం చెప్పారు.



వివరాలు తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి



బాధితులను పరామర్శిస్తున్న జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి

# ప్రజా రవాణాలో ఆర్టీసీ బస్సుల తర్వాత ఆటోలే కీలకం

**ఆటోలో ప్రయాణించిన వేమిరెడ్డి దంపతులు..**

**నెల్లూరు, అక్టోబర్ 8 :**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన ఆటో డ్రైవర్లుకూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్టంలో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారన్నారు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి .ఆటో డ్రైవర్ల సేవలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొనేందుకు బుచ్చిరెడ్డి పాళెం పట్టణం టోల్ ప్లాజా వద్దకు చేరుకున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి లకు ఆటో డ్రైవర్లు మరియు తెలుగుదేశం నాయకులు ఘనస్వాగతం పలికారు. శాలువాలు, పుష్ప గుచ్చాలతో సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు.అనంతరం ప్రసన్న అనే మహిళా ఆటో డ్రైవర్ ఆటోలో కూర్చొని ఆటో డ్రైవర్ల సేవలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు.అటు టోల్ ప్లాజా నుంచి ఇటు నారాయణాద్రి లే అవుట్ వరకు బుచ్చి పట్టణం మీదుగా దాదాపు 500 లకు పైగా ఆటోలతో ఆటో సోదరులు నిర్వహించిన భారీ ర్యాలీలో సంక్షేమ సారధి చంద్రబాబు జిందాబాద్,వేమిరెడ్డి దంపతుల నాయకత్వం వర్ధిల్లాలి అన్న నినాదాలతో బుచ్చిరెడ్డి పాళెం పట్టణ ప్రతిధ్వనించాయి. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా రవాణా రంగంలో ఆర్టీసీ కి ఎంత ప్రాధాన్యత వుందో ఆటో వ్యవస్థ కూడా అంతే ముఖ్యమైందన్నారు.
రవాణా కోసం ప్రజలు ఆర్టీసీ బస్సుల తర్వాత ఎక్కువగా ఎక్కేది ఆటోలేనన్నారు. రాష్టం ఆర్థిక ఇబ్బందులలో వున్నా ఆటో సోదరులను ఆదుకోవాలన్న ఏకైక లక్ష్యంతో "ఆటో డ్రైవర్ల సేవలో" పథకాన్ని అమలు చేసి సిఎం చంద్రబాబు నాయుడు కార్మికుల పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 10 వేలు యిస్తే కూటమి ప్రభుత్వం ప్రతి ఆటో డ్రైవర్లకు దసరా కానుకగా ఆటో సోదరుల అకౌంట్లలో 15 వేలు జమ చేసి ఆదుకున్నారనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మంది ఆటో సోదరుల ఖాతాల్లో రూ.435 కోట్లు అందజేస్తే ఒక్క నెల్లూరు జిల్లాలోనే 17వేల 409 వేల మందికి 26.11 కోట్లు జమ చేశారన్నారు.అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆటో డ్రైవర్లకు ఆర్థిక చేయూత ఇవ్వాలనే సంకల్పంతో కోవూరు నియోజకవర్గంలో 2 వేల,795 మంది ఆటో సోదరులకు 4 కోట్ల 19 లక్షల 25 వేల ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆమె ఆటో సోదరుల పక్షాన ధన్యవాదాలు తెలియచేసారు. 15 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఎన్నికల సందర్భంగా చేసిన హామీలను దశల వారీగా అమలు చేస్తున్నామని పెన్షన్ల పెంపు, దీపం 2 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలెండర్లు, అన్నదాత సుఖీభవ, మత్స్యకారసేవలోతల్లికి వందనం తదితర సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం పేదలను ఆదుకుంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాలంటేనే భయపడే పడే పరిస్థితి వుండేదన్నారు.
గతంలో 20 వేలున్న గ్రీన్ ట్యాక్స్ ను కూటమి ప్రభుత్వం 3 వేలకు తగ్గించిందన్నారు. ఆటో డ్రైవర్ల కోసం గత ప్రభుత్వం 260 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే... సీఎం చంద్రబాబు.435 కోట్లు అందించారన్నారు.యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా అధికారం చేపట్టగానే తొలి సంతకం ద్వారా మెగా డిఎస్సికి శ్రీకారం చుట్టి రాష్ట వ్యాప్తంగా15,941 మంది ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టిందన్నారు. కోవూరు నియోజకవర్గంలో 67 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారన్నారు.ఆర్థికంగా సవాళ్లున్నా.. ఊహించని స్థాయిలో సంక్షేమం,అభివృద్ధి అందిస్తూ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తూ రాష్టాన్ని అన్ని రంగాల్లో టాప్‌లో నిలిపేలా కష్టపడుతున్న సీఎం చంద్రబాబు కి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి, మంత్రి నారా లోకేష్ కు అండగా నిలిచి స్వర్ణాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి, వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ దొడ్ల విజయలక్ష్మి,బుచ్చి అగ్రికల్చర్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్ ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, బుచ్చి వైస్ చైర్మన్లు శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, బుచ్చి రూరల్ మరియు అర్బన్ టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్ ,గుత్తా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు టంగుటూరు మల్లారెడ్డి, కోవూరు, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బత్తల హరికృష్ణ, ఎంవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



విజయోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

# భారీ ఆటో ర్యాలీ

**పాల్గొన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిదంపతులు**

**నెల్లూరు, అక్టోబర్ 8:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించిన ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన భారీ ఆటో ర్యాలీలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, టిడిపి, బిజెపి, జనసేన, నాయకులు ,కార్యకర్తలు ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.



యూనిఫారంలో ఆటోవారితో వేమిరెడ్డి దంపతులు, చైర్పర్సన్‌లు



మాట్లాడుతున్న కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హాజీవలి, రామ్మోహన్

# బైకును ఢీకొన్న లారీ.. ఇద్దరి మృతి

**ముద్దనూరు, అక్టోబర్ 8:**
మండల పరిధిలోని కొత్తపల్లె సమీపంలో ఉన్న జాతీయ రహదారిలో బుధవారం ఉదయం లారీ బైకు ఢీకొనడంతో ఇరువురు వ్యక్తులు మృతి చెందారు. పోలీసులు వివరాల మేరకు హాజీవలి(31) అతని స్నేహితుడు రామ్మోహన్(36) రాయల్ ఎన్‌ఫీల్డ్‌పై చిలంకూరు ఐసిఎల్ ఫ్యాక్టరీలో పనికి వెళ్తుండగా అదే సమయంలో ముద్దనూరు వైపు నుండి ఎర్రగుంట్లకు వెళ్తున్న లారీ సున్నపరాలపల్లి క్రాస్ రోడ్డు సమీపంలోకి రాగానే బైకు వెనక భాగాన్ని ఢీకొంది. దీంతో బైకు నడుపుతున్న హాజీవలి అక్కడికక్కడే మృతి చెందగా వెనుక భాగాన కూర్చున్న రామ్మోహన్‌కు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే 108 ద్వారా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు కొండయ్యకి ఘన సన్మానం

**అట్లూరు, అక్టోబర్ 8:**
అట్లూరు మండలం బెడుసుపల్లి మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించి గత నెల 30 తేదీ పదవీ విరమణ చేసిన ఈ.కొండయ్యను పలు శాఖల అధికారులు, పార్టీల నేతలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. బుధవారం అట్లూరు మండలం ఎంఆర్‌సి కార్యాలయం, స్త్రీ శక్తిభవన్‌లో పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ను ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ వృత్తిలో 36 సంవత్సరాలు సుదీర్ఘకాలం ఉపాధ్యాయ వృత్తి నిర్వహించి పదవి విరమణ చేసిన కొండయ్య చేసిన సేవలను కొనియాడారు. కొండయ్య తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విలియం రాజు, ఎంఈఓ -2 ఖాదర్ వల్లి అట్లూరు మండలం మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రామాంజనేయ రెడ్డి, కంచి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, బాబు, గురుమూర్తి, సిఆర్పి రమణారెడ్డి ఉపాధ్యాయ సంఘం నాయకులు అధికారులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడు కొండయ్యను సన్మానిస్తున్న దృశ్యం

# పిడుగుపాటు ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

**మెలియాపుట్టి, అక్టోబర్ 8:**
మెలియాపుట్టి మండలం,గంగరాజపురం గ్రామ పరిధిలో గల గ్రానైట్ క్వారీలో పిడుగుపాటుకు గురై ముగ్గురు కార్మికులు మృతి చెందడం బాధాకరమని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు ప్రమాదంపై వివరాలు తెలుసుకునేందుకు అధికారులతో కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అనంతరం కార్మికులకు సమయపాలనతో పాటు సరైన భద్రత కల్పించాలని అధికారులకు,క్వారీ నిర్వాహకులకు తెలియజేశారు అలాగే ప్రమాదంపై త్వరితగతిన నివేదిక తయారు చేసి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



# ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ కమిటీ ఏకగ్రీవం

**రామకుప్పం, అక్టోబర్ 8:**
మండలంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ కమిటీ ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద జిల్లా ఇన్చార్జి కిషోర్, జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ అధ్యక్షతన ఎన్నికలు జరిగాయి. దీంతో ముస్లిం మైనార్టీ మండలాధ్యక్షుడుగా నాసిర్ భాష గౌరవ అధ్యక్షులుగా రియాజ్ అహ్మద్ లను ఎన్నుకున్నారు. వారికి శాలువా కప్పి పూలమాలలు వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, గోవిందప్ప, జయప్ప, రమేష్ ,రిజ్వాన్ భాషా, ఆఫీస్ ,ముజాహిద్ ,చాన్ బాష తదితరులు పాల్గొన్నారు.




నూతనంగా ఎన్నికైన మైనార్టీ సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నేతలు

# ఉచిత రక్తపరీక్షల శిబిరానికి మంచి స్పందన

**రామకుప్పం, అక్టోబర్ 8:**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో చేపట్టిన ఉచిత రక్త పరీక్షల శిబిరానికి మంచి స్పందన లభించిందని కూటమి నేతలు, వైద్య సిబ్బంది తెలిపారు. బుధవారం మండలంలోని విజలాపురం ప్రాథమిక ఆసుపత్రి పరిధిలో ఆనిగానూరు, బల్ల గ్రామపంచాయతీలోని పేద ప్రజలకు 42 రకాల రక్తపరీక్షలు సేకరించారు. ఈనెల 8 నుండి నవంబర్ 22 వరకు వైద్య శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం ఏడు నుంచి తొమ్మిది గంటల వరకు పరగడుపున రక్తపరీక్షలు చేసుకోవాలన్నారు. శిబిరంలో మధుమేహం, లివర్ ప్రొఫైల్, కిడ్నీ, సి బి సి తదితర వైద్య పరీక్ష ఫలితాలు అందజేశారు. అనంతరం వైద్య పరీక్షలు కరపత్రాలు ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ మునస్వామి, నేతలు రామ్మూర్తి ,నాగభూషణం, హెల్త్ అసిస్టెంట్ బాలు, పుష్పజ్యోతి, సంధ్య, రాధా గ్లోరీ , ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



వైద్య శిబిరం కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నేతలు, వైద్య సిబ్బంది

# చీటింగ్ కేసులో ఇద్దరి అరెస్టు

**పాతపట్నం, అక్టోబర్ 8:**
ఫోర్జరీ సంతకాలతో తప్పుడు పత్రాలు సృష్టించి చెల్లి శ్రీనివాసరావుకి అమ్మచూపి అతని నుండి లక్షల్లో డబ్బులు తీసుకొని మోసం చేసిన పాతపట్నం మండలం చిన్న పద్మాపురం గ్రామానికి చెందిన బాడాన వెంకట్రావు, సారవకోట మండలం గోవర్ధనపురం గ్రామానికి చెందిన జోగి రమేష్‌ని పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. పాతపట్నం అమ్మవారి గుడి సమీపంలో ఉంటే శేషారావు భూమిరి సంబంధించి ఫోర్జరీ సంతకాలతో తప్పుడు పత్రాలను సృష్టించి ఆ స్థలాన్ని చెల్లి శ్రీనివాసరావుకి అమ్మచూపి అతని నుండి వీరు లక్షల్లో డబ్బులు తీసుకొని మోసం చేశారు. డబ్బుల గురించి అడిగితే తమ స్నేహితులైన టెక్కలి మండలం. లింగాలవలసకు చెందిన యడ్ల గోపి , కొంతమందితో కలిసి ఫిర్యాదిని బెదిరించారు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు బాడాన వెంకట్రావు, జోగి రమేష్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. వీరికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసు పాతపట్నం పరిసర ప్రాంతాల్లో పెద్ద చర్చకు దారితీసింది. స్థానికులు భూమి లావాదేవీలలో మోసాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పాతపట్నం ఎస్ఐ కే.మధుసూదన్ రావు మాట్లాడుతూ నకిలీ సంతకాలు, తప్పుడు పత్రాలు సృష్టించడం ద్వారా అమాయకులను మోసం చేసే సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. ఇలా ఎవరైనా మోసాలకు పాల్పడినట్లయితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. భూక్రయ విక్రయాలకు సంబంధించిన పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# గొర్రెలు మేకల పెంపకందారులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి

**జిల్లా డైరెక్టర్ రేగాన.తిరుపతిరావు..**

**ఎల్ఎన్ పేట, అక్టోబర్ 8:**
గొర్రెలు మేకలు పెంపకం దారులు అనేక సమస్యలతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గొర్రెలు మేకల పెంపకం దారుల సొసైటీ జిల్లా డైరెక్టర్ రేగాన.తిరుపతి రావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.బిసీ కార్పొరేషన్ సబ్సిడీ తో ఆంధ్ర ప్రదేశ్ గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ రుణం తో జాయింట్ గా 2.20 లక్షల రుణం మంజూరు చేయాలి.ఎన్సిడిసి రుణాల 250 కోట్లు లో రెండో విడత విడుదల చేసిన 88 కోట్లు ఖర్చు చేసి,మూడో విడత 120 కోట్లు నిధులు మంజూరు కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతీ పెంపకం దారులకు 50 శాతం సబ్సిడీ తో 5 లక్షల రుణం అందజేయాలి.ఉచిత వైద్య సేవల సౌకర్యం కల్పించాలి.వర్షాకాలం లో అంటు వ్యాధులు ప్రబలి గొర్రెలు మేకలు మృత్యువు వాతపడుతున్నాయి.వీటి నివారణకు సంవత్సరానికి నాలుగు సార్లు నట్టల నివారణ మందులు, రెండు సార్లు సాదరణ వ్యాక్సిన్ తో అవసరమగు ఇతర వ్యాక్సినేషన్ వేయాలని కోరారు.గొర్రెలు బీమా పథకం ఉచితం గా అమలు చేయాలి.ఆర్బీకెల కు నెలకు పదివేల రూపాయలు మందులు అందజేయాలని, మృతి చెందిన ఒక్కంటికీ పదివేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని,90 శాతం సబ్సిడీ తో ఉపాధి హామీ పథకం నిధులు తో షెడ్లు నిర్మించాలని, ఆరుబయట సంచరిస్తున్న పెంపకం దారుల గొర్రెలు మేకల సంరక్షణకు వలలు పంపిణీ చేయాలని ఆయన కోరారు.





సీఎం పర్యటన ఏర్పాట్లు గురించి అధికారులకు ఆదేశాలు ఇస్తున్న జిల్లా కలెక్టర్

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా..

**నెల్లూరు, అక్టోబర్ 8 :**
ఈనెల 10వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున, పర్యటన ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలోని విస్వసముద్ర బయో ఇథనాల్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రానున్న దృష్ట్యా, ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల తో కలసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈదురు బిట్ 2 గ్రామం లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడి నుండి నంద గోకులం లైఫ్ స్కూల్, గోశాల, విస్వసముద్ర బయో ఇథనాల్ ప్లాంట్ ప్రాంతాలను పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయవలసిందిగా పోలీస్ అధికారులకు సూచించారు. ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా, భాధ్యత తో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అనూష, డిటిసి చందర్, ఆర్ అండ్ బి, విద్యుత్ ఎస్ ఈలుగంగాధర్, రాఘవేందర్, తదితర వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



విస్వసముద్ర బయో ఇథనాల్ ప్లాంట్‌ను పరిశీలించిన కలెక్టర్ పలువురు అధికారులు

# సిజిఐపై చెప్పు విసరిన రాకేష్ కిషోర్‌పై దేశద్రోహం కేసు పెట్టాలి

## బహుజన టీచర్స్ అసోసియేషన్ నిరసన..

**నెల్లూరు, అక్టోబర్ 8 :**
సుప్రీంకోర్టు సర్వోన్నత న్యాయాధిపతి బి.ఆర్ గవాయిపై చెప్పు విసిరిన లాయర్ రాకేష్ కిషోర్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ (బిటిఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు కందుకూరు అంబేద్కర్ బొమ్మ సెంటర్లో బిటిఏ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీటీఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కల్లగుంట మోహన్ రావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు సిజేఐపై దాడి జరగడం అంటే న్యాయవ్యవస్థపై దాడి రాజ్యాంగంపై దాడి జరిగినట్లుగా భావించాలన్నానరు. చెప్పు విసిరిన రాకేష్ కిషోర్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని కోరారు. డివిజన్ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ దళిత బహుజనలు అత్యున్నతమైన రాజ్యాంగ పదవులలో ఉండటం సహించలేని సనాతన ధర్మ మనువాదులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఈ చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని భారత న్యాయవ్యవస్థను రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల శాఖ అధ్యక్షులు రమణయ్య పిడిసుబ్రహ్మణ్యం మోహన్ రావు కోటేశ్వరరావు పొన్నలూరు మండల ప్రధాన కార్యదర్శి అంజయ్య వివి పాలెం మండల ప్రధాన కార్యదర్శి వెంకటరావు శివ నారాయణ మెండా వెంకట్రావు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మాట్లాడిన కల్లగుంట మోహన్ రావు

# ప్రతి ఇంటికి జీఎస్‌టీ 2.0 ఫలాలు అందాలి

## జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశాభివృద్ధికి బాటలు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 8 :**
కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీఎస్‌టీ 2.0 సంస్కరణలు దేశాభివృద్ధికి బాటలు వేస్తాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జీఎస్‌టీ సంస్కరణలతో ప్రతి ఇంట్లో దీపావళి కాంతులు వెల్లివిరుస్తున్నాయని పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన జీఎస్‌టీ 2.0 అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీఎస్‌టీ తగ్గింపుతో ప్రజలకు,వ్యాపారులకు కలిగే మేలును ఆయన వివరించారు. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి.. జీఎస్‌టీ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా 'వుయ్ సపోర్ట్ జీఎస్‌టీ' అనే బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబు ఆదేశాలతో జీఎస్టీ పై ప్రచారం చేయడం సంతోషంగా ఉందన్నారు. దేశం ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న కీలక సమయంలో కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించేలా జీఎస్‌టీ సంస్కరణలు చేపట్టిందన్నారు. ఈ విషయంలో ప్రధాని మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం జీఎస్‌టీపై దాదాపు 500 సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. 2017లో నాలుగు స్లాబులతో జీఎస్‌టీని ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం.. దాన్ని మరింత సులభతరం చేస్తూ రెండు స్లాబులతో జీఎస్టీ 2.0 ను ప్రవేశపెట్టిందన్నారు. పేదలకు మరింత లబ్ధి చేకూరేలా తీసుకున్న నిర్ణయంతో దేశప్రజలకు దాదాపు 2 లక్షల కోట్ల మేర లబ్ధి కలుగుతుందని చెప్పారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వానికి 8,000 కోట్ల రూపాయల మేర నష్టం కలుగుతున్నా ప్రజా సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు జీఎస్‌టీని ప్రోత్సహిస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో వ్యవసాయం, చేతివృత్తులు, పర్యాటకం, ఆరోగ్యరంగం వంటి అన్ని కీలక రంగాలు దీనితో లాభపడుతున్నాయని వివరించారు. జీఎస్‌టీ 2.0పై ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని ఎంపీ వేమిరెడ్డి సూచించారు. ఇది ప్రతి ఒక్కరితో ముడిపడిన కార్యక్రమమని, ఇందులో ప్రజల భాగస్వామ్యం తప్పకుండా ఉండాలన్నారు. ఎవరి పరిధిలో వారు.. వీలైనంత మందికి జీఎస్‌టీ 2.0పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకరు మరో 10 మందికి అవగాహన కల్పిస్తే.. వారు మరికొందరికి అవగాహన కల్పించేలా చూడాలన్నారు. తమకు అందుతున్న మేలును వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. గతంలో ఆరోగ్య, జీవిత బీమా మీద 18 శాతం జీఎస్‌టీ ఉంటే ఇప్పుడు నుంచి పూర్తిగా తొలగించారని, ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్‌ష్యూరెన్స్ తీసుకోవాలని సూచించారు. క్యాన్సర్ మందులు, ఇతర అత్యవసర మందులపై జీఎస్‌టీ ఇప్పుడు పూర్తిగా తొలగించడంతో ప్రజలకు మరింత అందుబాటులో ఉంటున్నాయన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఈ సంస్కరణలను స్వాగతిస్తూ, రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జీఎస్‌టీ అంశంపై ఈ నెల 16న ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలులో పర్యటిస్తున్నట్లు వెల్లడించారు.

జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు అడిగిన వెంటనే జీఎస్‌టీ 2.0 అవగాహన కార్యక్రమానికి హాజరైన ఎంపీ వేమిరెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమానికి ఎంపీ అందించిన సహాయ సహకారాలను కొడియాడారు. జీఎస్‌టీ 2.0పై ఇప్పటికే క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు దశల వారీగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. జీఎస్‌టీ వల్ల ప్రజలకు ఎంతో లబ్ధి కలుగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే తమ శాఖ తరఫున రేట్ల బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇందులో ప్రజలను భాగస్వాములను చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రంగాలవారీగా జీఎస్‌టీ లబ్ధిని ఆయన సభ ముందుంచారు. కార్యక్రమంలో జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్, ప్రోగ్రాం కన్వీనర్ కృష్ణమోహన్, మదీన వాచ్ అధినేత ఇంతియాజ్, ఏసీసీ రాష్ట్ర అధ్యక్షులు రంగయ్యనాయుడు, నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, గుడి హరిరెడ్డి, వివిధ రంగాల ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



జీఎస్టీ 2.0 సంస్కరణ గురించి మాట్లాడుతున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

# వస్తు తయారీలో ప్రమాణాలు పాటించాలి

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 8:**
ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా విక్రమ సింహపురి యూనివర్సిటీలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, ఎఫ్ఎస్ఎంఈ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాండర్డ్స్ కాన్ క్లేవ్‌లో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూఏ వస్తువు అయినా వినియోగదారులకు ఇబ్బంది లేకుండా మంచి నాణ్యతతో అందించాలి అని తెలిపారు. గత ఐదేళ్లలో ఆ ప్రమాణాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసి ప్రజల ప్రాణాలకే ముప్పు ఏర్పడిన పరిస్థితి చూశాం అని అన్నారు. దగ్గు మందు కారణంగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందని,ఏ వస్తువు విషయంలోనూ ప్రమాణాలు తగ్గితే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు అని హెచ్చరించారు. నకిలీ మద్యం విషయం వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం వేగంగా స్పందించింది అని స్పష్టం చేశారు. ఆ స్కామ్ తో సంబంధం ఉన్న టీడీపీ నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేసేశారు అని అన్నారు. నిందితులను అరెస్ట్ చేయడమే గాక కఠినచర్యలు ఉండేలా ఆదేశాలు ఇచ్చారు అని పేర్కొన్నారు. ఇలాంటి స్పందన వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎప్పుడూ లేదు అని విమర్శించారు. పరిశ్రమలు పెద్దసంఖ్యలో ఏర్పాటవుతున్నాయని, అదే సమయంలో వాటి కాలుష్యాన్ని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అని తెలిపారు. ప్రధానంగా పేదలు, గిరిజనులు ఎక్కువ కాలుష్యం బారిన పడుతున్నారు అని అన్నారు. వారికి కష్టాల నుంచి విముక్తి కల్పించేందుకు నా ప్రయత్నాలను కొనసాగిస్తూనే ఉన్నాను అని స్పష్టం చేశారు. నేలటూరు పంచాయతీ ప్రజలను సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు 2019కి ముందే ఆర్అండ్ఆర్ కాలనీ నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం రాగానే ఆ పనులు నిలిపివేశారు..ఐదేళ్లు అడుగు ముందుకు పడలేదు అని విమర్శించారు. కాలుష్యంతో నేలటూరు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పైనాపురం పంచాయతీకి చెందిన గిరిజన కాలనీల ప్రజలు కూడా చాలా దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్నారు అని అన్నారు.

రైసుమిల్లుల కాలుష్యంతో నెల్లూరు నగర పరిధిలోని ప్రజలే అనేక ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. ప్రజలు వినియోగించే వస్తువుల విషయంలో ప్రమాణాలు పాటించినట్టుగానే కాలుష్యం తీవ్రత పెరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కూడా ఉంది అని అన్నారు. ఈ క్రమంలో నిర్వహించిన ప్రస్తుత వర్క్ షాప్ మంచి ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగడం ఆనందదాయకం అని అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఏపీపీసీబీ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి పి. కృష్ణయ్య,కలెక్టర్ హిమాన్షు శుక్లా, విక్రమ సింహపురి యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



స్టాండర్డ్స్ కాన్ క్లేవ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి



ప్రసన్న కుమార్ రెడ్డికి మొక్కను అందజేసిన జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు దేవరం సాయి హస్వంత్ రెడ్డి

# మాజీ మంత్రి ప్రసన్నను కలిసిన సాయి హస్వంత్ రెడ్డి

**నెల్లూరు, అక్టోబర్ 8:**
వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు దేవరం సాయి హస్వంత్ రెడ్డి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులైనారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు, వైసీపీ రాష్ట్ర పిఏసిసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని దేవరం సాయి హస్వంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోవైసీపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పచ్చిపాల రాధాకృష్ణ రెడ్డి, కోవూరుమండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి, వైసీపీ వాలంటీర్ల విభాగం జిల్లా కార్యదర్శి కవరగిరి ప్రసాద్ ,గున్నం జనార్ధన్ , చంద్రశేఖర్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



దేవాలయానికి సామగ్రి అందజేసిన డాక్టర్ ప్రణీత్

# పాండురంగ స్వామి దేవాలయానికి సామగ్రి అందజేత

## డాక్టర్ ప్రణీత్ ..

**నెల్లూరు, అక్టోబర్ 8 :**
ఆత్మకూరు పట్టణం 19వ వార్డు, శివాలయం వీధిలో నిర్మాణం జరుగుతున్న పాండురంగ స్వామి దేవాలయానికి యాంప్లిఫ్లేయర్ అవసరం ఉందని దేవాలయ వ్యవస్థాపకులు తెలియజేయగా,వెంటనే స్పందించి ,డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్టు అధినేత డాక్టర్ ప్రణీత్ భక్తి భావంతో దేవాలయానికి యాంపిఫ్లేయర్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడుతూ మీకు దేవాలయానికి సంబంధించి, ఇంకేమి అవసరమైన నా వంతు సహయ,సహకారాలు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.మధుసూదన్, పి. వెంకటేశ్వర్లు ట్రస్టు సభ్యులు డాక్టర్ కుమార్, తోడేటి అశోక్ పాల్గొన్నారు.

# "స్వచ్ఛత హి సేవ" అవగాహన కార్యక్రమం

**విశాఖపట్నం, అక్టోబర్ 8:**
అనకాపల్లిలోని గౌరీ గ్రంథాలయంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ - విశాఖపట్నం ఫీల్డ్ ఆఫీస్ "స్వచ్ఛత హీ సేవ-2025" అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించింది. "స్వచ్ఛోత్సవ్" థీమ్‌కు అనుగుణంగా చేపట్టిన ఈ కార్యక్రమం స్వచ్ఛ భారత్ మిషన్ను ప్రోత్సహిస్తూ, జీరో-వేస్ట్ అలవాట్లు, సామూహిక శానిటేషన్ పై అవగాహన కల్పించింది. గౌరీ గ్రంథాలయాన్ని సందర్శించే పాఠకులు, సభ్యులను ఉద్దేశించి %జదీజ% డైరెక్టర్ పి. రత్నాకర్ మాట్లాడారు. "స్వచ్ఛత హి సేవ కేవలం ఒక ప్రచారం కాదు, ఇది మన భవిష్యత్తు తరాలకు శుభ్రమైన, పచ్చదనంతో కూడిన దేశాన్ని అందించే ఒక ప్రమాణం. అనకాపల్లిలో జరిగే ఈ విధమైన కార్యక్రమాలు, ప్రతి చిన్న శుభ్రతా చర్య కూడా స్వచ్ఛ భారత్ లక్ష్యానికి ఎంత ఉపయోగకరమో గుర్తు చేస్తాయి." అని అన్నారు. గ్రంథాలయం పరిసరాలను శుభ్రంగా ఉంచి సానుకూల వాతావరణాన్ని సృష్టించమని పాఠకులకు, సభ్యులకు పిలుపునిచ్చారు.
పుస్తక పఠనం లాగా, శుభ్రత, పరిశుభ్రమైన అలవాట్లు.. శారీరక, మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని తెలిపారు.

# మూడేళ్ల బాలుడి మృతికి కారణమైన అంగన్వాడీ టీచర్, హెల్పర్ అరెస్టు

**తనకల్లు, అక్టోబర్ 8 :**
సంపులో పడి మూడేళ్ల బాలుడి మృతికి కారణమైన అంగన్వాడీ టీచర్, హెల్పర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తనకల్లు మండలం, ముత్యాలవారి పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో జూన్ 3వ తేదీ పుప్పాల సంధ్యారాణి, పుప్పాల గిరీష్ బాబు దంపతుల కుమారుడు పుప్పాల నిశాంత్ బాబు (3) సంపులో పడి మృతి చెందిన సంఘటనపై తల్లి పుప్పాల సంధ్యారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనకల్లు ఎస్ఐ అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో అంగన్వాడీ టీచర్ పుప్పాల రాధమ్మ, అంగన్వాడీ హెల్పర్ కత్తి కుళాయమ్మ నిర్లక్ష్యం కారణంగానే బాలుడు సంపులో పడి మృతి చెందినట్లు తేలింది. తదుపరి దర్యాప్తు నిమిత్తం కేసును కదిరి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కి అప్పగించారు. దీంతో కదిరి రూరల్ సిఐ నాగేంద్ర బుధవారం అంగన్వాడీ టీచర్ పుప్పాల రాధమ్మ, అంగన్వాడీ హెల్పర్ కత్తి కుళాయమ్మ అరెస్ట్ చేసి రిమాండుకు పంపించారు.

# నెల్లూరు ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించిన మహిళలు

## కాకాణి పూజిత ఆధ్వర్యంలో మహిళల మెరుపు ధర్నా..

**నెల్లూరు, అక్టోబర్ 8 :**
కాకాణి పూజితమ్మ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ముందు నకిలీ మద్యం తయారీదారులపై చర్యలు చేపట్టాలని ధర్నా నిర్వహించి, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన మహిళలు. నకిలీ మద్యం ప్రాణాలను హరిస్తుందంటూ, మద్యం బాటిళ్లను పగలకొట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ మద్యంపై పూర్తిస్థాయి విచారణ జరిపించి, సూత్రధారులు, పాత్రధారులపై చర్యలు చేపట్టాలని మహిళలు డిమాండ్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితమ్మ ఆధ్వర్యంలో, జోనల్ మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరీతో పాటు భారీగా తరలివచ్చి, కూటమి పాలన పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన మహిళలు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నిర్వహించిన మెరుపు ధర్నాకు తక్కువ సమయంలోనే నకిలీ మద్యం సమస్య పట్ల స్పందించి, భారీగా తరలి వచ్చిన మహిళలకు పేరుపేరున పూజితమ్మధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగాకాకాణి పూజిత మాట్లాడుతూకల్తీ మద్యంతో అమాయకుల ప్రాణాలు బలి తీసుకోవడం అన్యాయం అని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఊరూరా బెల్టు షాపులు, విచ్చలవిడిగా మద్యం పంపిణీ చేస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంది అని విమర్శించారు.

చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా చేస్తానని, మద్యాంధ్ర ప్రదేశ్ గా మార్చేశాడు అని పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో మంచినీళ్లు కరువైన ప్రాంతాలలో కూడా, విచ్చలవిడిగా మద్యం లభ్యమవుతుంది అని తెలిపారు. మద్యం ఎల్లవేళలా అందుబాటులో ఉండటంతో మహిళలు తీవ్ర వేధింపులకు గురికావడమే కాకుండా, తమ ఇంటి యజమానులను కోల్పోతున్నారు అని తెలిపారు. కల్తీ మద్యం కాటుకు ఇంటి పెద్దలు బలి కావడంతో మహిళల జీవితాలు రోడ్డున పడుతున్నాయని,జగనన్న ప్రభుత్వంలో పారదర్శక విధానంతో ప్రభుత్వ ఆధ్వర్యంలో మద్యం షాపులు నిర్వహించారు అని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజారోగ్యానికి భంగం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నా, మద్యం పాలసీపై స్కామ్ జరిగిందంటూ చంద్రబాబు ప్రభుత్వం దుష్ప్రచారం చేపట్టింది అని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో లేని మద్యం స్కామును సృష్టించిన చంద్రబాబు, నేడు రాష్ట్రంలో జరుగుతున్న మద్యం స్కామ్ లపై ఏం సమాధానం చెబుతాడు అని ప్రశ్నించారు. జగనన్న ప్రభుత్వంలో మద్యం షాపులు పరిమితి వేళల్లో అన్ని రకాల తనిఖీలతో నాణ్యమైన మద్యం విక్రయించారుఅని, జగనన్న పాలనలో బెల్టు షాపులు లేకుండా, నకిలీ మద్యం తయారుకాకుండా "సెబ్" (స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో) అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసి కట్టడి చేశారు అని అన్నారు.
కూటమి పాలనలో నేడు ప్రతి నాలుగు మద్యం బాటిళ్లలో ఒక నకిలీ మద్యం బాటిల్ ఉండటం దురదృష్టం అని తెలిపారు.
నకిలీ మద్యం వల్ల నెల్లూరు జిల్లాలో కూడా అనేకమంది బలికావడం కలచివేస్తుందని, కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని తాకట్టు పెడుతుంది అని విమర్శించారు. నేడు ఆంధ్ర రాష్ట్రంలోని మద్యం మాఫియా నెట్ వర్క్, పొరుగు రాష్ట్రాలకు కూడా విస్తరిస్తుందని,ప్రతినిత్యం ఎక్సైజ్ శాఖ దాడులలో వేలాదిగా నకిలీ మద్యం బాటిళ్లు గుర్తిస్తున్నారంటే, ప్రభుత్వ పెద్దల ప్రోత్సాహం స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా నకిలీ మద్యం తయారీపై, పటిష్ట చర్యలు తీసుకొని ఉక్కుపాదంతో అణిచివేయాలి అని అన్నారు. నకిలీ మద్యాన్ని అరికట్టడంతో పాటు, తయారీకి కారుకులైన వ్యక్తులు ఎంతటి వారైనా, కఠిన చర్యలు చేపట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం అని స్పష్టం చేశారు.




కాకాని పూజిత ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించిన మహిళలు



డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం




రోగులకు పౌష్టికాహారం అందిస్తున్న ప్రగతి సభ్యులు

# గూడూరు ఏరియా హాస్పిటల్‌లో ఎయిడ్స్ రోగులకు పౌష్టికాహారం పంపిణీ

## ప్రగతి సేవా సంస్థ అధినేత కడివేటి చంద్రశేఖర్ ..

**గూడూరు, అక్టోబర్ 8 :**
ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో 30 మంది ఎయిడ్స్ వ్యాధి బాధితులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. పేద ప్రజలందరూ వైద్య నారాయణుడిగా భావిస్తున్న "డాక్టర్ సి.ఆర్.రెడ్డి పేర డాక్టర్ సి. ఆర్. రెడ్డి ఆరోగ్య సంజీవని" కార్యక్రమం డాక్టర్.జనార్ధన్ రెడ్డి. డాక్టర్. రోహిణి సంపూర్ణ సహాయ సహకారాలతో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల జీవన ప్రమాణాలు పెంచడం కోసం పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతినెలా క్రమం తప్పకుండా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేస్తున్నామని అన్నారు. దీన్ని చక్కగా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్న డాక్టర్ జనార్దన్ రెడ్డి, డాక్టర్ రోహిణికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న, ప్రగతి సేవా సంస్థ ట్రెజరీ కాటూరి శ్రీనివాసులు కుటుంబ సభ్యులు వాకాటి రామ్మోహన్‌రావు, రిటైర్డ్ ఎస్పై ప్రభాకర్, పిల్లిల శ్రీనివాసులు, డిఎంసి సభ్యులు వెంకటేశ్వరరావు, వాచ్ షాప్ రాము, కుమార్ నాయుడు, కే ఆర్ ఎం, శ్యామ్, వెంకట్రావు హాస్పిటల్ సిబ్బంది సాయి తదితరులు పాల్గొన్నారు.

# మంచూ ఫెర్రర్ ను కలిసిన ఎమ్మెల్యేలు

**అనంతపురం రూరల్, అక్టోబర్ 8 :**
అనంతపురం ఆర్ డి టి మైదానంలో జర్నలిస్టుల స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టుల క్రికెట్ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరైన సందర్భంగా సత్య సాయి అనంతపురం ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచూ ఫెర్రర్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్ డి టి సంస్థకు అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ తో పాటు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యేలు పల్లి సింధూర రెడ్డి బండారి శ్రావణి ఎమ్మెస్ రాజు అమిలేని సురేంద్రబాబు మాజీ మంత్రి డాక్టర్ పల్లె భరోసా ఇచ్చారు.



# మళ్లీ అవకాశాలు పట్టుకుంటున్న పూజా

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ భామల్లో టాప్‌లో ఉంటుంది పూజాహెగ్డే. తమిళం, హిందీ, తెలుగు భాషల్లో టాప్ స్టార్లతో కలిసి నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఈ పొడుగు కాళ్ల సుందరికి తెలుగులో హిట్ పడక చాలా కాలమే అవుతుంది. తెలుగులో కూడా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. ఈ లీడింగ్ హీరో రవి నెలకుడిటి దర్శకత్వంలో ఓ తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో జెట్ స్పీడ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఈ సినిమాతో లాంగ్ గ్యాప్ తర్వాత పూజా హెగ్డే మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా కథనాల ప్రకారం ఈ సినిమా కోసం పూజా హెగ్డే ఏకంగా రూ.3 కోట్లు పారితోషికం తీసుకుంటుందని టాక్. అయితే రెమ్యునరేషన్ భారీగా డిమాండ్ చేస్తున్న కారణంగా పూజాహెగ్డే తెలుగు సినిమాలకు దూరమైందని కొన్ని రోజుల క్రితం వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ దుల్కర్ సల్మాన్ టీంకు ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో పూజా హెగ్డేను  తమ టీంలోకి తీసుకుందట. ఇక ఈ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ తెలుగులో దుల్కర్ సల్మాన్ సినిమాతో మళ్లీ ఫాంలోకి రావాలని చూస్తున్నట్టు అర్థమవుతుంది. ఇటీవలే రజినీకాంత్ నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది పూజా హెగ్డే. ఈ పాటలో అందాలు ఆరబోస్తూ కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. కూలీ సాంగ్ భారీ హిట్ అయింది. ఇక దుల్కర్ సల్మాన్ సినిమా బ్లాక్ బస్టర్ అయితే పూజాహెగ్డేకు తెలుగులో మళ్లీ మంచి రోజులు వచ్చినట్టేనని చెప్పొచ్చు.

# లోక సినిమాతో హిట్ సాధించిన కళ్యాణి

లోక సినిమాతో రూటు మార్చేసింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలువడమే కాదు.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. అత్యధిక గ్రాస్ సాధించిన సౌతిండియన్ ఫీ మేల్ సెంట్రిక్ మూవీగా నిలిచింది. మాలీవుడ్ లో గత రికార్డులు బీట్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కళ్యాణి ప్రియదర్శన్ మళ్లీ గ్లామరస్ అవతార్‌లోకి మారిపోయింది. ఎవరూ ఊహించని విధంగా సూపర్ గ్లామర్ రోల్‌లో దర్శనిమిచ్చింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ భామ కమర్షియల్ సినిమా హీరోయిన్‌గా ట్రాన్స్‌ఫార్మేషన్ అయిన తీరుకు షాక్ అవుతున్న ఫాలోవర్లు, నెటిజన్లు.. ఈ సాంగ్‌లో వేసిన స్టెప్పులకు ఫిదా అవుతున్నారు.గ్లామరస్ పాత్ర గురించి కళ్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ.. ఓ యాక్టర్‌గా నేను ఇదివరకెన్నడూ చేయని పాత్రలను చేయాలని నాకు నేను చాలెంజింగ్‌గా తీసుకుంటా. ఈ పాటలో అలాంటి కొన్ని మూమెంట్స్ ఉన్నాయి. నా డైరెక్టర్ భువనేశ్ ఈ విషయం గురించి నాకు చెప్పినప్పుడు.. అతడు ఉ।నితి। కథకు చాలా ముఖ్యమైన అందమైన కమర్షియల్ మ్యూజికల్ పీస్‌ను అద్భుతంగా ఎలా తీశాడోనని అనిపించింది. దీనివెనుకున్న కారణాలు చాలా శక్తివంతమైనవి. ఏదైనా కొత్తగా చేయాలని.. చాలా బాగా కష్టపడటం జరిగింది. మీరంతా ఈ పాటను ఇష్టపడతారని ఆశిస్తున్నానని చెప్పుకొచ్చింది.



# మాస్ జాతర నుంచి మరోపాటు



రవితేజ  హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా కొత్త దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర'. అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో 'హుడియో హుడియో' పాటను విడుదల చేయనున్నారు. చిట్టి చిలకా.. చిన్న మొలకా..అంటూ సాగే లిరిక్స్‌ను దేవ్ రాయగా అబ్దుల్ వహాబ్, భీమ్స్ సిసిరోలియో ఆలపించారు. ఇటీవల ఇందులోని 'ఓలే ఓలే' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పాట లిరిక్స్‌లో అసభ్య పదాలు ఉన్నాయిని విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రవితేజ, దర్శకుడు ఈ విమర్శలపై స్పందించారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ, వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలను పాటలుగా చెబుతుంటారు. వాళ్లు తిట్టుకున్నట్లు అనిపిస్తుంది కానీ, వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారని దర్శకుడు భాను అన్నారు.  విమర్శలు చేసేవారు కేవలం పాటలోని కొన్ని పదాలను మాత్రమే చూస్తున్నారు. తర్వాత వచ్చే సరదా సంభాషణలను చూడడం లేదు. సినిమా చూశాక ఈ పాట వెనక ఉన్న అసలు కథ మీకు అర్థమవుతుంది. ప్రేక్షకులకు అందరికీ ఈ పాట నచ్చుతుంది. అయినా ఇప్పుడు ఇంగ్లిష్‌లో కొన్ని పదాలు సాధారణం అయిపోయాయి. వాటిని తెలుగులో చెప్పినప్పుడే కొందరికి సమస్య వస్తుందని రవితేజ చెప్పారు. ఇక ఈ పాట సినిమాలో సన్నివేశానికి సరిగ్గా సరిపోతుందని శ్రీలీల అన్నారు.

# ఓటీటి లోకి వార్-2 ఎంటర్

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ నటుడు ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం వార్. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటించగా.. అనిల్ కపూర్, అశుతోష్ రాణా, అలియాభట్, బాబీ దేవోల్, శర్వారీ వాఘ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించగా.. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించాడు. ఈ చిత్రం ఇండెపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్సడ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ప్లిక్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 9 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియన్ రా ఏజెన్సీలో ప్రముఖుడైన ఏజెంట్ కబీర్(హృతిక్) కిరాయి హంతకుడిగా మారి హత్యలు చేస్తుంటాడు. ఇదిలావుంటే.. చైనా, రష్యా, శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ దేశాలన్నీ ఒక కోటరీగా మారి, 'కలి' పేరుతో ఇండియా పతానానికి ఎ÷-లాన్ చేస్తాయి. ఈ మిషిన్‌ని కబీర్‌కు అప్పజెబుతాయి. కబీర్‌ను అడ్డుకునేందుకు విక్రమ్ చలపతి (జూనియర్ ఎన్టీఆర్) రంగంలోకి దిగుతాడు. అసలు కబీర్‌కీ, విక్రమ్‌కు మధ్య ఉన్న బంధం ఏంటి? 'కలి' వల్ల భారత ప్రధానికి పొంచివున్న ముప్పును వీరిద్దరూ ఎలా ఆపారు? ఈ మిషన్‌లో వింగ్ కమాండర్ కావ్య లూత్ర(కియారా అద్వానీ) పాత్ర ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.